# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 13, జనవరి 2026 | 16 పేజీలు






## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

అంగన్వాడీ కేంద్రంలో ఆహార నియమాలు పాటించాలి..

కలెక్టరేట్ కు వచ్చే ప్రతి ఉద్యోగి, సందర్శకులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి...

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

2లో...



# ప్రభుత్వం మానవీయ కోణంలో.. పనిచేస్తుంది

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వర్చువల్‌గా ప్రణామ్ వయోవృద్ధుల డీ కేర్ సెంటర్ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వృద్ధులైన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీవితంలో కోత విధించే విధంగా చట్టంలో మార్పు

బీబీనగర్, ప్రభాతవార్త

మానవీయ కోణంలో ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో వయోవృద్ధుల ప్రణామ్ డేటా కేర్ సెంటర్ ను సోమవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వయసు మీద పడిన వృద్ధులైన తల్లిదండ్రులను నేడు కొంతమంది నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి కొడుకుల జీతాల నుండి 1015 శాతం కోత కోసి నేరుగా తల్లిదండ్రులకు పంపి విధంగా చట్టంలో మార్పు తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరికి వైద్యం అందించే విధంగా హెల్త్ పాలసీ తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించగా

2 లో..

# మంట మండుతున్న.. ధరలు



పెరిగిన కూరగాయల ధరలు పండుగ వేళ

భారమైన కూరగాయల కొనుగోలు

ఆందోళనలో సామాన్య ప్రజలు

తగ్గిన దిగుమతితో పెరిగిన ధరలు

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

పెరిగిన ధరల ప్రభావం సామాన్య, మధ్యతరగతి ప్రజానీకంపై తీవ్ర భారం పడుతుంది. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు.

2 లో..




2 లో..

# మున్సిపల్ చైర్మన్ల పీఠాలపై కన్నేసిన నేతలు



రిజర్వేషన్లపై తొలగని ఉత్కంఠ

ఆశావాహుల్లో టెన్షన్.. టెన్షన్

ఈనెల 16న వెల్లడి కానున్న ఓటర్ల జాబితాలు

ఈనెల చివరి వారంలో వెలువడనున్న ఎన్నికల నోటిఫికేషన్..!

పట్టణ కేంద్రంలో నెలకొన్న ఎన్నికల కోలాహలం

# తీగ లాగితే కదులుతున్న డొంకలు

స్టాంపు డ్యూటీ సొమ్ము కే టోకరా

ప్రైవేట్ వ్యక్తుల జేబులోకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము

యాదాద్రి భువనగిరి జిల్లాలో 1300 డాక్యుమెంట్లపై వ్యత్యాసం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ...!

పోలీసుల విచారణలో బయటపడుతున్న మరిన్ని అక్రమాలు

సుమోటగా కేసును స్వీకరించిన లోకాయుక్త

యాదగిరిగుట్ట కేంద్రంగా సాగిన అక్రమ రాకెట్

2లో...

యాదాద్రి భువనగిరి బ్యూరో
ప్రభాతవార్త

యాదగిరిగుట్ట కేంద్రంగా సాగిన భారీ స్టాంపు డ్యూటీ అక్రమాల రాకెట్ క్రమంగా వెలుగులోకి వస్తోంది. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం : కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి. బి .చంద్రశేఖర్

నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి. జనవరి 12

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లాలో



2 లో..

## మానవీయ కోణంలో ప్రభుత్వం పని చేస్తుంది

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రత్యక్షంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు తో కలిసి ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గొప్ప కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ప్రణామ్ పేరుతో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడం బాలల కోసం బాలల భరోసా పథకం దివ్యాంగుల కోసం ట్రై సైకిల్ పంపిణీ వివిధ పరికరాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా మూడు గొప్ప కార్యక్రమాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం ఎంతో గొప్ప కార్యక్రమమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహేందర్ రెడ్డి, చైర్మన్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలయ్య, డివిజన్ చైర్మన్ సత్య వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహ్మా రెడ్డి వయోవృద్ధుల సంక్షేమ ఆశ్రయ సంఘం అధ్యక్షుడు కాసుల సత్యనారాయణ గౌడ్, తహాశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారిని డాక్టర్ పావని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, సుర్వి వేణు గౌడ్ వయోవృద్ధుల సంఘం సభ్యులు బండారు అగమయ్య గౌడ్, బొర్ర లింగ రెడ్డి, బాషబోయిన పెంటయ్య, సోం నర్సింహ్మా, యాస నర్సింహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంట మండుతున్న ధరలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ క్రమంలో పెరిగిన కూరగాయల ధరలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. సంక్రాంతి పండుగ వేళ కూరగాయల ధరలు మంట మండుతున్నాయి. ధరలు పైపైకి పోవడంతో జనం పరేషాన్ అవుతున్నారు. ఎక్కువ శాతం మంది కూరగాయలతో చేసిన కూరలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో ధరలు పెరగడం కూరగాయల కొనుగోలుకు అడ్డంకిగా మారింది. ఏ కూరగాయ ముట్టుకున్న కిలో 60 నుంచి 80 రూపాయలు ధర పలుకుతుంది. 20 రోజుల సమయంలోపే 30!! ధరలు పెరిగినట్లు ప్రజలు అంటున్నారు. కూరగాయల తోటల సాగు తగ్గడంతో దిగుబడి తగ్గి ధరలు నింగి నంటాయని పలువురు అంటున్నారు. ఎక్కువ శాతం కూరగాయల తోటలు సాగు చేస్తే మార్కెట్ కు తీసుకొచ్చి అమ్మేవారు. దీంతో సరిపడ కూరగాయలు మార్కెట్లో అందుబాటులో ఉండి తక్కువ ధరకు దొరికేవి. ప్రస్తుతము దిగుబడి తగ్గిన నేపథ్యంలో ధరలు కొండెక్కాయి. హైదరాబాదు తోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి కూడా దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దళారుల నుండి కొనుగోలు చేసిన స్థానిక వ్యాపారులు కొంత లాభం చూసుకుని ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. హోల్ సేల్ మార్కెట్లో కొంతమేరకు తక్కువగా ఉన్నప్పటికీ రిటైల్ బహిరంగ మార్కెట్లో ధరలు ఎక్కువగా పలుకుతున్నట్లు వినియోగదారులు అంటున్నారు. పట్టణాల్లో కిలో 85 రూపాయలు ధర ఉండగా గ్రామాలకు వచ్చేసరికి 90 రూపాయలకు చేరుతుంది. లాభం చూసుకొని అమ్ముకుంటున్న నేపథ్యంలో భారం అంతా కొనుగోలుదారులపై పడుతుంది. పెరిగిన కూరగాయల, అత్యవసర వస్తువుల ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలకు పండగ సంతోషం లేకుండా చేస్తుంది.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం : కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి. బి .చంద్రశేఖర్

**(మొదటి పేజీ తరువాయి..)**

7 మున్సిపాలిటీలలోని 162 మున్సిపల్ వార్డులలో తుది ఓటరుజాబితాను ప్రచురించడమే కాకుండా, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు తెలియజేశారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి మున్సిపల్ ఎన్నికలకు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఈనెల 12 న వార్డుల వారిగా తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, 13న ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని, వీటిపై అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ, నోడల్ , ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను గుర్తించడం జరిగిందని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిజర్వేషన్లు వచ్చిన వెంటనే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మెటీరియల్ కు ఇదివరకే చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు , వార్డు లొకేషన్ ఖరారు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఎన్నికల సామాగ్రి, సిబ్బంది, శిక్షణ అన్ని రకాలుగా సమకూర్చుకొని ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్య దర్శి, కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, తగినంత బందోబస్తు, ఎన్నికల సామాగ్రి పంపిణి, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాల నియామకం, నామినేషన్ల స్వీకరణకు కార్యాలయాల గుర్తింపు వంటి అంశాలపై ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూఅదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

## తీగ లాగితే కదులుతున్న డొంకలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కోట్ల రూపాయల స్టాంపు డ్యూటీ సొమ్ము ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్లినట్లు ప్రాథమిక విచారణలో తేలడం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఒక డాక్యుమెంట్‌తో మొదలైన విచారణ ఇప్పుడు వందల డాక్యుమెంట్ల అక్రమాలకు దారి తీస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1300కు పైగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో స్టాంపు డ్యూటీ వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. భూముల క్రయవిక్రయాల సమయంలో వాస్తవ మార్కెట్ విలువను తగ్గించి చూపడం, తక్కువ స్టాంపు డ్యూటీతో రిజిస్ట్రేషన్లు జరపడం ద్వారా ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు.

**యాదగిరిగుట్టే కేంద్రంగా అక్రమ వ్యవహారం...**

భక్తుల రద్దీతో పాటు భూముల ధరలు విపరీతంగా పెరిగిన యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలే ఈ అక్రమాల కేంద్రంగా మారినట్లు తెలుస్తోంది. లేఅవుట్లు, వెంచర్లు, వాణిజ్య స్థలాల రిజిస్ట్రేషన్లలో ఒకే తరహా విధానంతో స్టాంపు డ్యూటీ తగ్గించి చూపినట్లు విచారణలో బయటపడుతోంది. కొందరు డాక్యుమెంట్ రైటర్లు, మధ్యవర్తులు కలిసి అక్రమ మార్గంలో డాక్యుమెంట్లు సిద్ధం చేసినట్లు పోలీసుల అనుమానం. ఇదిలా ఉంటే మండల కేంద్రానికి చెందిన బస్వరాజుఅనే వ్యక్తితో పాటు రాజపేట మండలానికి చెందిన పాండు అనే వ్యక్తి మరో ఇద్దరు స్నేహితులు కలిసి ఈ అక్రమ దందాకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టిన వైనంపై వరంగల్ సిసిఎస్ పోలీసులు తనదైన శైలిలో కూపి లాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ అక్రమ రాకెట్ వెనక ఎవరెవరి హస్తాలు ఉన్నాయోనన్న విచారణ సాగుతుంది

**పోలీసుల విచారణలో వెలుగుచూస్తున్న కొత్త కోణాలు...**

ఈ వ్యవహారంపై పోలీసులు చేపట్టిన విచారణలో రోజుకో కొత్త కోణం బయటపడుతోంది. ఒకే సర్వే నంబర్‌కు వేర్వేరు విలువలు చూపడం, రిజిస్ట్రేషన్ సమయంలో అధికారిక మార్గదర్శక విలువలను పక్కన పెట్టడం, అక్రమంగా తక్కువ ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే కొన్ని డాక్యుమెంట్లను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులను విచారిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే గత కొన్ని సంవత్సరాల రిజిస్ట్రేషన్ రికార్డులన్నింటినీ పరిశీలించాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వ సొమ్ము ప్రైవేట్ జేబుల్లోకి...**

స్టాంపు డ్యూటీ రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన సొమ్ము అక్రమంగా పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో కేవలం ప్రైవేట్ వ్యక్తులే కాకుండా, కొందరు అధికారులు కూడా పరోక్షంగా సహకరించారన్న అనుమానాలువ్యక్తమవుతున్నాయి. విచారణ పూర్తయితే అక్రమాలకు బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసే అవకాశముందని సమాచారం.

**సుమోటోగా కేసు స్వీకరించిన లోకాయుక్త...**

ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన లోకాయుక్త సుమోటోగా కేసును స్వీకరించింది. పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు తెలిసింది. అవసరమైతే అధికారుల ఆస్తులు, లావాదేవీలపై కూడా విచారణ జరపనున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి.

**జిల్లాలో ఆందోళన...**

ఈ అక్రమాలపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతోంది. నిజాయితీగా పూర్తి స్టాంపు డ్యూటీ చెల్లించిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అక్రమాలకు పాల్పడిన వారందరినీ గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేస్తున్నారు. తీగ లాగితే డొంక కదిలినట్లు, ఈ కేసులో ఇంకా ఎన్ని అక్రమాలు బయటపడతాయోనన్న ఉత్కంఠ నెలకొంది. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట, రాజాపేట మండల కేంద్రాలుగా ఈ అక్రమ రాకెట్ దందా కొనసాగడంతో వరంగల్ సిసిఎస్ పోలీసులు పూర్తిస్థాయిలో కూపీ లాగేందుకు రంగంలోకి దిగారు. ఈ అక్రమ దందా రాకెట్ వ్యవహారాలు జనగామ జిల్లా కేంద్రంలో వెలుగు చూసిన సంఘటనను కూపి లాగితే యాదగిరిగుట్ట మండల కేంద్రానికి చెందిన బస్వరాజు, రాజాపేట మండల కేంద్రానికి చెందిన పాండు అనే వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించుకోవడంతో పూర్తిస్థాయిలో అక్రమాల బాగోతం వ్యవహారాలపై కూపి లాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ అక్రమ దందా రాకెట్ గుట్టు యాదగిరిగుట్ట, రాజాపేట ప్రాంతాలకే కే పరిమితమైందా లేక ఇతర ప్రాంతాల్లో ఏమైనా కొనసాగిందా, ఈ దందా వెనకాల ఎవరెవరి హస్తాలు ఉన్నాయో తేల్చేందుకు పోలీసుల విచారణ కొనసాగుతుంది.

## మున్సిపల్ చైర్మన్ల పీఠాలపై కన్నేసిన నేతలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారులో జాప్యం రాజకీయ వర్గాల్లోనే కాకుండా ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠతకు దారి తీస్తోంది. ఏ మున్సిపాలిటీలో ఏ వార్డు, ఏ వర్గానికి కేటాయించబడుతుందన్న అంశంపై స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల కేటాయింపులు ఈసారి కీలకంగా మారాయి. ఇదిలా ఉండగా, ఈ నెల 16వ తేదీన తుది ఓటర్ల జాబితాలు విడుదల కానుండటంతో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. గత నెలలో ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలు తుది దశకు చేరుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రిజర్వేషన్లే ప్రధాన అడ్డంకి...గత ఎన్నికల రోస్టర్‌ను ఆధారంగా చేసుకుని ఈసారి కొన్ని వార్డుల్లో రిజర్వేషన్ల మార్పులు తప్పవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో గతంలో సాధారణ వార్డులుగా ఉన్న కొన్ని స్థానాలు ఈసారి రిజర్వ్ కావచ్చన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రచారానికి సిద్ధమైన పలువురు ఆశావాహులు వ్యూహాత్మకంగా వెనకడుగు వేస్తూ, పరిస్థితిని గమనిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటేమున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చైర్మన్‌పీఠాలపై రాజకీయ నేతల చూపు పడింది. ఏ మున్సిపాలిటీలో ఏ వర్గానికి చైర్మన్ పదవిదక్కనుందన్న స్పష్టత లేకపోవడంతో ఆశావాహుల్లోఉత్కంఠత తారస్థాయికి చేరింది. పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది నియామకం, ఈవీఎంల భద్రత, ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఓటర్ల జాబితాల విడుదల అనంతరం ఈ నెల చివరి వారంలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. 2019లో మున్సిపాలిటీల చైర్మన్ ల రిజర్వేషన్ ఇలా...ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 18 మున్సిపాలిటీ రిజర్వేషన్లు గతంలో ఇలా జరిగాయి. అందులోనల్లగొండ ఓసీ జనరల్, చిట్యాల జనరల్ ,హాలియా జనరల్ ,దేవరకొండ జనరల్, చండూరు బీసీ మహిళ, నందికొండ జనరల్ మహిళ, మిర్యాలగూడ జనరల్, సూర్యాపేట జనరల్, హుజూర్ నగర్ జనరల్ మహిళ, కోదాడ జనరల్ మహిళ, నేరేడుచర్ల ఎస్సీ జనరల్, తిరుమలగిరి ఎస్సీ మహిళ, భువనగిరి బీసీ జనరల్, ఆలేరు బీసీ జనరల్, పోచంపల్లి బీసీ మహిళ ,చౌటుప్పల్ బీసీ జనరల్ ,మోత్కూరు జనరల్ మహిళ ,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ బీసీ మహిళకు చైర్మన్ స్థానాలు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న అయోమయం...నోటిఫికేషన్ వెలువడే వరకు ప్రచార వ్యయాలను తగ్గించుకుంటూ వేచి చూసే ధోరణి ఆశావాహుల్లో కనిపిస్తోంది. బ్యానర్లు, హోర్డింగులు, ప్రచార సామగ్రి ముద్రణ వంటి పనులను చాలామంది తాత్కాలికంగా నిలిపివేశారు. రిజర్వేషన్లపై స్పష్టత వచ్చిన వెంటనే రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగేఅవకాశముందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఓటర్ల జాబితాల వెల్లడి, రిజర్వేషన్ల ఖరారు, నోటిఫికేషన్ ప్రకటనలతో వచ్చే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల రాజకీయ వాతావరణం పూర్తిస్థాయిలో వేడెక్కనుంది. అప్పటివరకు ఆశావాహుల్లో టెన్షన్.. టెన్షన్ తప్పదన్న పరిస్థితి కొనసాగుతోంది.

## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

**సూర్యాపేట, జనవరి 12, ప్రభాతవార్త:**

ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలనుస్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని , ప్రజావాణి దరఖాస్తులపై పర్యవేక్షణ ఉంటుందని అలాగే కొన్ని శాఖలలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని వాటిని తగ్గించుకోవాలని రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పై కూడా దృష్టి పెట్టాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఫైల్స్ ఫర్నిచర్ క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని త్వరలో ప్రతి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అపరిశుభ్రంగా, ఫైల్స్ సరిగా లేని కార్యాలయాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కలెక్టరేట్ కు వచ్చే ప్రతి ఉద్యోగి, సందర్శకులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి వీటిని అతిక్రమించిన వారికి త్వరలో జరిమానాలను కూడ వసూలు చేయటం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత అధికారులను అన్నారు. తదుపరి జిల్లా స్థాయి ఆహార భద్రతా సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా చూడటానికి హోటళ్లు, దాబాలు, ఫుడ్ స్టాల్స్ తయారీ కేంద్రాలపై విస్తృతంగా తనిఖీలు, దాడులు నిర్వహించాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, హాస్టళ్లు మరియు అంగన్వాడీ కేంద్రాల నుండి ప్రతి నెలా ఆహార నమూనాలను సేకరించాలని . కల్తీ ఆహారం విక్రయించే వారి పై కేసులు నమోదు చేయాలని సూచించారు. సంక్రాంతి సెలవులకు ముందు సంబంధిత ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల విద్యాధికారులు అన్ని పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేసి ఆరు పదార్థాలు సరిగా ఉన్నాయో లేవో చూడాలని కలెక్టర్ అన్నారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్సులను పొందేలా చూడాలని ఆదేశించారు.

## కన్నుల పండుగగా మెరుగు నాగరాజు ఇంట్లో అయ్యప్ప స్వామి పడిపూజ

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 12



స్వామియే శరణమయ్యప్ప... హరిహర సుతనే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాముల శివ స్వాముల శరణు ఘోషతో నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల మూసి రోడ్డులోని మెరుగు నాగరాజు గృహంలో ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా రంగురంగుల పూలతో అలంకరించారు గురు స్వామి గోపిశెట్టి గిరి స్వామి ఆధ్వర్యంలో ముందుగా శ్రీ విఘ్నేశ్వర స్వామి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి శ్రీ అయ్యప్ప స్వామి చిత్రపటాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం నియభిషేకం నిర్వహించారు అయ్యప్ప స్వాముల భజన పాటలతో అక్కడి ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మారుమ్రోగింది అయ్యప్ప స్వాముల భజనలు భక్తులను ఆకట్టుకుంది పెద్ద ఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా మెరుగు నాగరాజు ధర్మపత్ని జ్యోతి మాట్లాడుతూ నూతనంగా నిర్మించుకున్న తన నివాసంలో అయ్యప్ప శివ స్వాములు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించుకోవడం నాకెంతో ఆనందంగా ఉన్నది ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ స్వాములు మూడో వార్డు కాంగ్రెస్ నాయకులు బంధుమిత్రులు పిల్లలు మహిళలు అన్నప్రసాద వితరణ చేయడం నాకెంతో ఆనందంగా ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు గోపిశెట్టి గిరి గురుస్వామి శేషరాజుపల్లి వీరస్వామి రావిరాల దయాకర్ స్వామి పాండు స్వామి సిగ శ్రీనివాస్ స్వామి

## బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12



కార్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని నార్కెట్పల్లి మండల ఎం ఆర్ పి ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కోదాడ పట్టణ కేంద్రంలో కార్ల రాజేష్ సంతాప సభ సందర్భంగా గత 52 రోజుల క్రితం పోలీస్ లాకప్ డెత్ అయిన కార్ల రాజేష్ తల్లి కార్ల లలితమ్మను ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు వడ్డేపల్లి నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే డిస్మిస్ చేయాలని , వెంటనే అరెస్టు చేయాలని, ఈ సంఘటనలో భాగస్వాములైన పోలీసులందరిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లే వరకు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేదాకా పోరాడుతాం అని తెలిపారు. తాము ఎల్లవేళల మీ కుటుంబానికి తోడుగా ఉంటామని ఆ తల్లికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పెద్ద మాదిగ లింగాల వేణుగోపాల్, మాజీ ఉప సర్పంచ్ సిరిపంగి స్వామి, వార్డు సభ్యులు మంద ఉమ గిరి ప్రసాద్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు బోడ శంకర్, లింగాల యాదయ్య, మంద శంకర్, దైద నాగరాజు, కొత్తూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సూరబోయిన గురువయ్య మృతి బాధాకరం

### గుడిపల్లి మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి

**పెద్దఅడిశర్ల పల్లి,12 జనవరి ప్రభాతవార్త:** గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరబోయిన గురువయ్య ముదిరాజ్ మృతి చాలా బాధాకరమని గుడిపల్లి మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి అన్నారు, సోమవారం నాడు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు, ఆయన వెంట గ్రామస్తులు రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం

కట్టంగూర్, జనవరి 11, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం నందు ఈనెల 14వ తేదీ బుధవారం రోజున జరిగే శ్రీ గోదా రంగ నాయక స్వామి కళ్యాణ మహోత్సవానికి సిద్ధమైంది. ఈ మేరకు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వాచనం, విశ్వక్సేన పూజ, 9:30 గంటలకు శ్రీ గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, పుష్పార్చన కార్యక్రమాల్ని నిర్వహిస్తారని, ఉ.10 గంటలకు వార్షిక (అష్టమ) ఏకాదశి హోమం, 10:30 కు కొట్నం, ఎదుర్కోళ్ళు, ఉ. 11: 46 ని.లకు శ్రీ గోదారంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మధ్యాహ్నం 1 గంటకు ఊరేగింపు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాద విని యోగం ఉంటుందని ఆలయ కమిటీ వారి వివరించారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గోదార రంగనాదుల కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కావాలని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ కోరారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, జనవరి 12, ప్రభాతవార్త,



కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్ కళ్యాణిల కుమార్తె కుమారుడిల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్య క్రమానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారుల నా ఆశీర్వదించిన వారిలో కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ సైదులు, మిట్టపల్లి శివశంకర్, అయితగోని నరసింహ గౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, కొంపెల్లి యాదయ్య గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, యరకల సైదులు, చౌగోని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి 2 లక్షల చెక్కు అందజేత

హుజూర్ నగర్ టౌన్, జనవరి 12,ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణము కు చెందిన ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారు వనజారాణి ఎస్బిఐ బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన జ్యోతి పథకం కింద 420 రూపాయల బీమా పథకం లబ్ధిదారు కావడంతో సోమవారం బ్యాంకు మేనేజర్ హర్ జ్యావ్ కౌర్, ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి రెండు లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న బీమా పథకం లో చేరి తక్కువ మొత్తం ప్రీమియం చెల్లించి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి రాము, వెంకీ, పిఓ సాయి కృష్ణ, రాజేశ్వరి, కనకదుర్గ లక్ష్మి నాగమణి, సుజాత పాపయ్య, తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

## నల్గొండ పట్టణ శివారులో భారీ దొంగతనం!

### 48 గంటల్లో కేసును చేదించిన రూరల్ పోలీసులు

### రూ. 60 లక్షల విలువైన స్వాధీనం

### వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పి జి రమేష్



**నల్గొండ రూరల్ జనవరి 12, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణం ఆర్జాల బావి శివారులోని నిధి పైపుల కంపెనీలో రాత్రి సమయంలో దొంగతనం చేసిన ముగ్గురు నిందితులను నల్గొండ రూరల్ పోలీసుల చాకచక్యంతో అరెస్టు చేశారు. అడిషనల్ ఎస్పీ రమేష్ కథనం ప్రకారం.. బర్మాదేశం నుండి ఇండియా కు శరణార్థులుగా వచ్చి దొంగతనాలు చేస్తున్నారని అన్నారు. ఇత్తడి సైజర్లు (40), అమరాన్ బ్యాటరీలు (35), యుపిఎస్ కేబుల్స్, ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ 50 కేజీలు, దొంగతనానికి ఉపయోగించిన ప్యాసింజర్ ఆటో గిళీ15గినీ4386 మొత్తం సుమారుగా రూ.60 లక్షల విలువైన దొంగ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు హైదరాబాద్ బాలాపూర్ కేంద్రంగా ముఠా కార్యకలాపాలు పాల్పడుతున్నారు. నిందితులు హమీద్ హుస్సైన్, జహాంగీర్ ఆలం, షఫిక్ ఆలం, పోలీసులకు మండలంలోని బుద్ధారం రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో నిందితులు పట్టుబడ్డారు. గతంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోనూ వీరిపైన కేసులు నమోదయ్యాయని అన్నారు. మరో నలుగురు నిందితులు మహమ్మద్ ఇస్లాం, కమల్ హుస్సేన్, ఖైసర్, నూర్ ఖాసిం పరారీలో ఉండగా గాలింపు చర్యలు పోలీసులు ముమ్మరం చేశారు. అడిషనల్ ఎస్పీ జి.రమేష్ నేతృత్వంలో, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేశారు. ఇట్టి కేసును నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో సిఐ రాఘవరావు, నల్గొండ టూ టౌన్ సర్కిల్, రూరల్ ఎస్సై దొంగరి సైదాబాబు, మరియు నల్గొండ రూరల్ పోలీస్ సిబ్బందిని ఎస్పీ, అడిషనల్ ఎస్పి అభినందించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ బడుగుల, డాక్టర్ ప్రసన్న రాజ్

కట్టంగూర్, జనవరి 12, ప్రభాతవార్త,



కట్టంగూరు మండలానికి చెందిన పిఎసిఎస్ కట్టంగూర్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్, అతని సోదరుని కుమారుడు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ప్రముఖ నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈమేరకు స్థానిక బీఎన్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులను ఆశీర్వదించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్, నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, కట్టంగూర్ మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రేకల రాజు నిమ్మనగోటీ శివ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతి, కుటుంబ విలువలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.

# మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**అనంతగిరి జనవరి 12 ప్రభాత వార్త:**

మామిడి సాగులో అధిక దిగుబడులు పొందడానికి యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మామిడి తోట సాగు యాజమాన్యం పద్ధతులు సస్యరక్షణ చర్లపై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికారి తీగల నాగయ్య పాల్గొని మాట్లాడారు మామిడి తోటలు సాగుచేసే రైతులు సమయాన్నికూలంగా ఎరువులు, పురుగు మందులు పిచికారి చేసి భారీ నుండి తోటను రక్షించుకోవాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్త సూచనలు మేరకు సరైన



సమయంలో రసాయనిక ఎరువులు పురుగుమందులను వాడాలని సూచించారు. అనంతరం కె వి కె గడ్డిపల్లి ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు బూడిద తెగులు ఆశించుతుందని నివారణకు ఎకరాకు 15 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలని, భూముఖ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ 0.3మీ.లీ, ఆజాడిరిక్టిన్ 1500పిపిఎం.2.5ఎం ఎల్, హెక్సా కోనజోల్ 2మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మామిడిలో పూత భాగరవడానికి మోనో పొటాసియం ఫోస్పేట్ (005234) గ్రా, పార్మ్యుల నెం 42 గ్రా, ప్లానోఫిక్స్ 0.1మి.లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పూత అంతా ఒకేసారి వచ్చాక నీటి తడులు ఇవ్వాలని, పరం పరాగ సంపర్కం జరిగేటప్పుడు పురుగులు మందులు వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వీకే సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్, కోదాడ డివిజన్ ఉద్యాన అధికారిని పి.అనిత, మండల ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, పి ఓ సి ఎస్ సి ఈవో మట్టపల్లి రమేష్, లక్ష్మణ్, గణేష్, రైతులు నెల్లూరి వెంకటప్పయ్య, గొట్టిముక్కల బాబురావు, నెల్లూరు విస్సర్లు, శేషగిరిరావు, వెంకటప్పయ్య, వరయ్య, మురళీకృష్ణ, రాధాకృష్ణ, జగన్మోహన్రావు, మురళి, రవివెంకటయ్య, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు తగిన ప్రాధాన్యత



**నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త**

:క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్, అట్టూరి పుష్ప నాగేందర్ రెడ్డి, గోసుల రాజేష్, ఎస్సై అజయ్ కుమార్ లు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడా పోటీ నిర్వహించిన వై వి ఆర్ యువసేన సభ్యులను అభినందించారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా పోటీల ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన అతిథులను, పీడీలను నిర్వాహకులు శాలువా, మెమంటాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు ఎలుగూరి నాగరాజు, దోసపాటి రవి, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, గుండు మహీందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపినాధ్, నాగవరపు సరస్వతి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, గుండు చిన్న శ్రీను, కాసాని శివ లింగం, గుండు విజయరామారావు, పల్లపు శ్రీను, పాతకోట్ల రాము, , శ్రీరాముల శ్రీను, మోలాన, కాసాని శివకృష్ణ, పీడీలు పేరెల్లి కోటి, పాతకోట్ల ప్రకాశ్, కలకొండ సృజన్, పాతకోట్ల నాగరాజు, ఉపాధ్యాయులు మేరాజుద్దున్, ఇంతియాజ్, నిర్వాహకులు కిరణ్, సతీష్, శ్రీను, ఉపేందర్, గోపాల్, చారి, ఎల్లయ్య, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాల లో సంక్రాంతి సంబరాలు...

**..... కోదాడ, జనవరి 12, ప్రభాతవార్త :**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో విద్యార్థినులు సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలు రంగవల్లులని, పండుగల ద్వారా మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగు రంగుల రంగ వల్లులను అలంకరించి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల ముగ్గులను అందంగా వేశారు. తమ ఆట పాటలతో పతంగులను ఎగరవేశారు. ముగ్గుల పోటీలో విజేతలకు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి సుస్మిత, రెండవ బహుమతి శరణ్య, మూడవ బహుమతి అనూష అందుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.



## సమస్యను పరిష్కరించాలని వినతి

**నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త:**

మండలంలోని కరివిరాల గ్రామంలో సోమవారం గ్రామసభ జరిగింది. గ్రామ సిపిఎం కార్యదర్శి కేశగాని భద్రయ్య డబల్ బెడ్ రూమ్ గృహాల సమస్యను పరిష్కరించాలని పాలకవర్గానికి, అధికారులకు విన్నవించారు. 50 డబల్ బెడ్ రూమ్ గృహాలు ఉండగా కేవలము 23 మంది మాత్రమే గృహాల్లో ఉంటున్నారని మిగిలినవి నిరుపయోగంగా ఉండటంతో విషసర్పాలు గృహాల్లోకి వస్తున్నాయని దీంతో నివాసం ఉంటున్న వారు భయాందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహాలు కేటాయించిన వారంతా వచ్చి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో గృహాలు నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరే అవకాశం ఉందన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు, అధికారులు హామీ ఇచ్చినట్లు భద్రయ్య తెలిపారు

## పారిశుధ్యం పై ప్రత్యేక ఫోకస్

**నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త:**

గ్రామంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం గ్రామంలో పారిశుధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్న లింగయ్య, దున్న మనీషా ప్రదీప్, పోలేబోయిన విజయ నాగరాజ్, మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, కాసాని శైలజసతీష్, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ లింగం, గుండు విజయరామారావు, పాతకోట్ల రాము, శ్రీరాముల శ్రీనివాస్, కాసాని శివ కృష్ణ, కిషోర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య వారోత్సవాలు

**నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త :**



మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం పారిశుద్ధ్య వారోత్స వాలు నిర్వహించారు. వీధులను శుభ్రం చేశారు. మురుగునీరును కాలువల్లో తొలగించి శుభ్రపరిచారు. పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతంగా పూర్తి చేశారు. సర్పంచ్ వెంపటి రామారావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, మాజీ ఎంపీపీ కాసాని వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు చింతలపాటి వీరమని శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాంపల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వరి పైర్లను పరిశీలించిన అధికారులు

**నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త :**

మండలంలోని రత్నవరం, సిరిపురం, తెల్లబెల్లి గ్రామాలలో సోమవారం వరి పైర్లను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. చలి తీవ్రత కారణంగా వరి పైర్ల ఎదుగుదల మందగించడం, ఎంత మోతాదులో యూరియా వాడాలి తదితర అంశాలను రైతులకు వివరించారు. తడి, పొడి పద్ధతిలో నీటి వినియోగంపై మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ క్షేత్ర పర్యటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోనిక, రైతులు బుచ్చిరెడ్డి, మిరియాల శ్రీను, రామారావు, బుచ్చయ్య పాల్గొన్నారు.



## మండల సర్పంచుల ఫోరం ఎన్నిఅధ్యక్షుడిగా భూక్యా నారాయణ

**అనంతగిరి జనవరి 12 ప్రభాత వార్త:**

మండల సర్పంచ్ల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ గ్రామాల సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలవరం తండా గ్రామ సర్పంచ్ భూక్యా నారాయణ ను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కిష్టాపురం సర్పంచ్ కత్రం జ్ఞానేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలిగా లక్కవరం సర్పంచ్ ఆళ్ళ నవ్య సురేందర్ రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయక్ కొత్తగూడెం సర్పంచ్, సహాయ కార్యదర్శులు శ్రీవిద్య బాలకృష్ణ అజ్మీరా తండా సర్పంచ్, బాలసుబ్రమణ్యాము పాత గోల్తండ సర్పంచ్, జయరాజు వెంకట్రాంపురం కోశాధికారి నందిగం శ్రీనివాస్ వాయిలసింగారం సర్పంచ్, గౌరవ సలహాదారులు నకిరికంటి వీరబద్రమ్మ ఎల్లయ్య అనంతగిరి సర్పంచ్, గౌరవ సభ్యులు మట్టపల్లి నరేష్ పాలవరం సర్పంచ్, నాగరాజు యసంతపురం సర్పంచ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మూసుకు శ్రీనివాస్ రెడ్డి తోపాటు సమన్వయ కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన పదాధికారులను అభినందిస్తూ, మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి

## రాజకీయాలకు అతీతంగా గుర్రంపోడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**గుర్రంపోడు, జనవరి 12, ప్రభాతవార్త**

:గుర్రంపోడు మండల కేంద్రంలోని బంగ్లా ఆవరణలో సర్పంచ్ జాల యాదయ్య అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు మరియు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. సి.సి. రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల మెరుగుదల వంటి పనులను సర్పంచ్ వివరించారు. రాబోయే కాలంలో మిగిలిపోయిన అంతర్గత రహదారులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ క్రమ తప్పకుండా తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని జాల యాదయ్య పేర్కొన్నారు. పెన్షన్లు, రేషన్ కార్డులు మరియు ఇతర లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని తీర్మానించారు. గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చిన వీధి



దీపాల సమస్య, స్మశాన వాటిక అభివృద్ధి మరియు పాఠశాల మోలిక సదుపాయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాల యాదయ్య మాట్లాడుతూ.. "గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం. రాజకీయాలకు అతీతంగా గుర్రంపోడును ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. బంగ్లా కేంద్రంగా జరుగుతున్న ఈ గ్రామసభ ప్రజల గొంతుకగా నిలుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, వార్డు సభ్యులు మురళి చారి, అమీర్, ఇద్దయ్య, మోలాన, ఖాదర్, శివ, సైదుమియ్య, లింగయ్య, కొండలు, గ్రామ పెద్దలు జాల పెద్ద సత్తయ్య, తగుళ్ల యాదయ్య, వెంకటయ్య, మరియు యువకులు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తీసుకుంటున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సర్పంచ్

**గుర్రంపోడు, జనవరి 12 ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ జాల యాదయ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు, వైద్యులు మరియు ఇతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా లేదా ఆసుపత్రిలోని ఫార్మసీలో మందుల నిల్వ స్థితిగతులను, రోగులకు ఉచితంగా అందుతున్నాయా ఆసుపత్రి పరిసరాలు మరియు వార్డులలో పరిశుభ్రతను తనిఖీ చేశారు, రోగులకు అందుతున్న వైద్య సేవలు మరియు



ఇతర మోలిక వసతులను సమీక్షించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, పంచాయితీ సెక్రటరీ నాగరాజు, వార్డు సభ్యులు మురళిచారి, అమీర్, ఇద్దయ్య, మోలానా, ఖాదర్, శివ, సయ్యద్ మియా, లింగయ్య, కొండలు, బిల్ కలెక్టర్ ముదుసు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి రామాలయం గుడికి యాభై వేలు విరాళం ప్రకటించిన బుసిరెడ్డి

**పెద్దవూర జనవరి 12 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు తుమ్మ మోహన్ ఆధ్వర్యంలో రామాలయ నిర్మాణానికి యాభై వేలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రకటించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో పంగవానికుంట ఉప సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, తేలపాటి నాగరాజు, ఈసం నాగార్జున, గోగు సైదులు, ఎర్ర సైదులు, ఓజ్జిరమ్మ,



రాములు, కొండల్, కుర్మేటి ఈదయ్య, బురుగు గణపతి, ఈసం దయాకర్, ఎర్ర యల్లయ్య, ఎర్ర సత్యనారాయణ, కుర్మేటి కోటేష్, బురుగు లక్ష్మీనారాయణ, షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, పోలేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అష్టాక్షరీ సహిత సుదర్శన నారసింహ హోమం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 12:**



హాలియా స్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రం లో ధనుర్మాసం పురస్కరించుకొని గత 27 రోజులుగా నిర్వహించిన అష్టాక్షరి సహిత శ్రీ సుదర్శన నారసింహ హోమం సోమవారం మహా పూర్ణహుతి ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం నవ కలశ ప్రతిష్ట, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం , మూర్తి కుంభ ఆవాహన, శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవరులకు పంచామృత అభిషేకము , మహా కుంభ ప్రోక్షణ, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. పితా వెంకటేశ్వరరాజు, మనాది రవీందర్, నామోజు లింగాచారి, చీనా నాయక్, అనిల్, అరుణ , వరలక్ష్మి, చంద్రకళ, లావణ్య , చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ తుది ఓటర్ల జాబితా విడుదల

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 12:**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితాను మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ మార్పులు, చేర్పులు, సవరణల అనంతరం తుది జాబితాను మున్సిపాలిటీ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను చూసుకోవాలని ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని కోరారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులలో 12, 801 మంది ఓటర్లు ఉండగా అందులో 6,270 మంది పురుషులు, 6,529 మంది మహిళలు, ఇద్దరూ ఇతరుల ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జన్మ దినోత్సవం,

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 12:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో హాలియా పబ్లిక్ స్కూల్ లో వివేకానంద స్వామి జయంతి, మరియు సైబర్ క్రైమ్ గురించిన అవగాహన సదస్సును ఏకల్ గ్రామోతాన్ ఫౌండేషన్ ( ఐ వీడి సెంటర్ అహల్య) నల్గొండ జిల్లా అధ్యక్షులు రాయప్రోలు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ లు హాజరై సమాజం లో జరుగుతున్న మోసాలు, ఆన్లైన్ మోసాలు, గతం లోనే వివేకానందుని సంకల్పం అని యువతే దేశ భవిష్యత్ కు మార్గం అని వివేకానంద అభిప్రాయాలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమం లో సెక్రటరీ తడకమళ్ళ శ్రీనివాస్, చెన్ను నర్సింహా రెడ్డి కోశాధికారి కొక్కు శంకర్, హాలియా కో ఆర్డినేటర్ పాదం వెంకటేశ్వర్లు, మహిళ విభాగం స్వాతి, గార్లపాటి శోభ, మారం అనిత కమిటీ సభ్యులునోముల నరేష్, మెండే వెంకన్న, ఏరెడ్ల కోటిరెడ్డి, అనుముల రామ్ చరణ్ మరియు ఆచార్యులు టీచర్స్ సుజాత, గీతా, నాగమణి, అమల తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా రంగవల్లులు



**త్రిపురారం, జనవరి 12. ప్రభాతవార్త:.**

తెలుగు లో వీళ్ళలో సంప్రదాయ బద్ధంగా ఆనందచోల మధ్య జరుపుకునే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు( రంగవల్లులు ) నిర్వహించారు. ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎస్ ఐ కైగూరి నరేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలలో దాగి ఉన్న కళాత్మక, సృజనాత్మకతను వెలికి తీసేందుకు సందేశాత్మకమైన ముగ్గుల పోటీలను నిర్వహించడంలో నిర్వాహకుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్ అనుముల నర్సి రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, భారత్ రెడ్డి, పి.బి శ్రీనివాస్, పలువురు వార్డు సభ్యులు తదితరులున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలి

**త్రిపురారం, జనవరి 12. ప్రభాతవార్త:.**

తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించాలని ఎస్ఐ కైగూరి నరేష్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి సౌజన్యంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి పండుగకు ఉన్న ప్రాధాన్యత లో భాగంగా రంగురంగుల రంగవల్లులతో మహిళలు లోగిళ్ళను సుందరంగా ఆకర్షణంగా పలు రకాల ముగ్గులతో ముస్తాబు చేయడం అభినందనీయమన్నారు. వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుమర్ల చంద్రారెడ్డి బైరం కృష్ణ, సలి కంటి బాలకృష్ణ, పడిశల శేఖర్ తదితరులు న్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలంటూ కలెక్టర్ కు వినతి.

**త్రిపురారం, జనవరి 12. ప్రభాతవార్త:.**

మండలంలోని రాగడప పరిధిలోని పలు తండాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని లచ్య తండ గ్రామానికి చెందిన పానుగోతు లాల్ సింగ్ సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత శీతాకాల వాతావరణ పరిస్థితులలో మండలంలోని లచ్య తండా, కాపు వారి గూడెం, పలుగు తండా, కుంకుడు చెట్టు తండా తదితర గ్రామాలలో గిరిజనులు ప్రభుత్వ వైద్యానికి నోచుకోకపోవడంతో వారిలో సీజనల్ గా వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా తండాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన కోరారు.

# స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు...

**చండూరు,జనవరి12,ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ చౌరస్తాలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద పేరు స్మరిస్తేనే ఆధ్యాత్మికత, ధైర్యం గుండెల్లో నిండిపోతాయని,ఆ మహనీయుని జీవితంలోని ప్రతి క్షణం ఓ అద్భుత ఘట్టమని అన్నారు."బలమే జీవనం బలహీనతే మరణం" అని ఆయన చెప్పిన మాటలు అక్షర సత్యాలని, ధైర్యముంటే ఎంతటి కష్టమైనా ఎదుర్కోవచ్చని అన్నారు.39ఏండ్ల వయసులో భారతదేశ కీర్తిప్రతిష్టలు, సంస్కృతి సంప్రదాయాలు



ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత శక్తి స్వామి వివేకానందుడని, భూమిపై నడయాడిన దైవాంశ సంబూతుడని కొనియాడారు.ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భరతమాత సేవలో తరించాలని ఆకాంక్షి ంచారు.మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు,చామలపల్లి సర్పంచ్ ముదిగొండ ఆంజనేయులు,జోగిగూడెం ఉపసర్పంచ్ పెండెం ఉపేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకన్న,బోడ ఆంజనేయులు,అన్నెపర్తి యాదగిరి,కళ్ళెం సురేందర్ రెడ్డి,పేర్ల గణేష్,యాదయ్య,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్,ఆవుల అశోక్ యాదవ్,పద్స నబోయిన శ్రీను,నాయకులు తిరందాసు శ్రీను,తడకమళ్ళ శ్రీధర్, కోమటి ఓంకారం,జిట్టగోని బాలు,చెనగాని శేఖర్,బొబ్బల శివకుమార్,మన్యం ప్రవీణ్, భూతరాజు శంకర్,దోటి కిరణ్,భూతరాజు వేణు,సంగెపు నరేష్,నకరికంట శ్రీను,తడికంటి రాజు,రావిరాల మారుతి,చిన్నగాని వినోద్,జిట్టగోని రాము,గండూరి శివ,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## సన్నాల ధాన్యానికి సంక్రాంతికి ముందే బోనస్

**చండూరురూరల్,జనవరి12,ప్రభాతవార్త:**
రైతులు పండించిన సన్నధాన్యం కొనుగోలు చేసి,సంక్రాంతికి ముందే బోనస్‌తో పాటు కలిపి డబ్బు చెల్లించడంపట్ల రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,పౌర సరఫరాలశాఖ కమీషనర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు వారు తమ ఆనందాన్ని పౌర సరఫరాలశాఖకు వీడియో రూపంలో రైతులు వెల్లడించారు.తమకు సంక్రాంతి సంబరం కలిగించిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని కొనియాడారు.రైతులకు ఎల్లవేళలా సహకరించిన పౌరసరఫరాలశాఖ డిటి మాచన రఘునందన్ ధన్యవాదాలు తెలిపారు.

## బంజారా సేవ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**నాంపల్లి,జనవరి12,ప్రభాతవార్త:**
నాంపల్లి మండల కేంద్రంలో బంజారా సేవ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగావత్ నంద నాయక్,మెగావత్ నీలా రవినాయక్ ఆధ్వర్యంలో నూతనంగా కమిటీ ఏర్పాటు చేశారు.బంజారా సేవ నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులుగా మేగావత్ రామ్ కుమార్,నాంపల్లి మండల అధ్యక్షుడుగా మేగావత్ రమేష్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.రాందాస్‌తండా ఉప సర్పంచ్ రమేష్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్,మెగావత్ సర్దార్,వంశీ,గోవర్ధన్,హరి,కృష్ణ, వినోద్,గోపాల్ నాయక్,శ్రీను,రాంబాబు, దశరథ్,బాలాజీ నాయక్,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం

**మర్రిగూడ /గట్టుప్పల్ జనవరి 12 ప్రభాతవా**



యువతీ యువకులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, మానసిక ఒత్తిడి తగ్గి సానుకూల ఆలోచనలతో జీవనం సాగించగలరని మండల అధ్యక్షులు రావుల యల్లప్ప అన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, వారిని జాతీయఅంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గట్టుప్పల మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చండూరు మున్సిపల్‌లో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి..



**చండూరు,జనవరి12,ప్రభాతవార్త:**
చండూరు మున్సిపల్‌లో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ యువకుల ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశంకు చండూరు యువకుల ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు,బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 12 ప్రభాతవా**
జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని గట్టుప్పల మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గట్టుప్పల సర్పంచ్ నామని జగన్నాథం, బీజేపీ మండల అధ్యక్షుడు రావుల యల్లప్పలు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని, హిందువులంతా ఏకతాటిపై నిలవాలని వారు పిలుపునిచ్చారు. మత మార్పిడులు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద ప్రసంగించిన మధుర స్మృతులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేడుకల అనంతరం గ్రామ ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నామని దత్తాత్రి, మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శులు ఇడం రాజు, నాగులగాని శ్రీనివాసులు, ఏలే మారయ్య, బ్రహ్మయ్య, చక్రపాణి, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు

## లెంకలపల్లిలో సీఐటీయూ గ్రామ సమన్వయ కమిటీ ఏర్పాటు

**మర్రిగూడ, జనవరి 12: ప్రభాతవా**



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో సోమవారం సీఐటీయూ గ్రామ సమన్వయ కమిటీని ఎన్నికల ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయితగోని గోపాల్ ను గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్‌గా, ఎస్.కె. సైదాబీ ను కోకన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ ఎర్పుల పద్మ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు ఐక్యంగా ఎదుర్కోవాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ సమన్వయ కమిటీ సభ్యులుగా ఎర్పుల లింగస్వామి, పగిళ్ల పురుషోత్తం, దామర ప్రమీల, ఏర్పుల సావిత్రి, తిప్పర్తి జయమ్మ, ఏర్పుల చిన్న మల్లయ్య, ఖాసీం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఐకెపి వివోఏలు, బిల్డింగ్ యూనియన్, అంగన్వాడీ కార్యకర్తలు, పెయింటర్స్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## ఉపాధిహామీ పథకాన్ని రక్షించుకోవాలి



**చింతపల్లి,జనవరి12,ప్రభాతవార్త:**
ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని,ఆ పథకాన్ని రక్షి ంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.రైతు సంఘం,సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని కుర్మపల్లీ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా జీపు జాత కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించి వీబీజీ రాంజీ అనే పేరుతో చట్టం చేయడం సరైందికదన్నారు.ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కులను కాలరాసే కొత్త లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విత్తన దిగుమతి చట్టాన్ని విద్యుత్ సంస్కరణ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు.రైతులకు మద్దతు ధర అందే విధంగా కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని కోరారు.కార్మిక,రైతాంగ,వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ జాతకు కుర్మపల్లీ గ్రామ సర్పంచ్ కట్ట మహేష్,ఉపసర్పంచ్ శ్రీశైలం మద్దతు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ కొత్త పథకాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ సభ ద్వారా తీర్మానం చేస్తూ కలెక్టర్ ద్వారా కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడిగుండ్ల రాములు,మండల నాయకులు పోలోజి బ్రహ్మం,రైతుసంఘం నాయకులు అమృతాచారి, సిఐటియు నాయకులు ఎల్లయ్య,కృష్ణయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**ఆలేరు, జనవరి 12,ప్రభాతవార్త:**
జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విభాగం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించింది. సోమవారం పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేశారు. ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్ మాట్లాడుతూ.. వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని, అందరు యువ కులు వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని, అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టారని, ఎంతో మంది అతనికి శిష్యులయ్యారన్నారు. యువతరమైన విద్యార్థులు ఒక సంకల్పం తీసుకోవాలన్నారు. వారు తీసుకునే సంకల్పం ఒక గొప్ప లక్ష్యంగా ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేంద్రస్వామిస్, ఎన్ సి సి కాడెట్లు, వినయ్, శ్రీరామ్, భరత్, మనోజ్, శ్రీశాంత్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## డీఎస్పీ శివరాం రెడ్డి

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 12** నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని సోమవారం డ్రగ్స్ నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని స్వామి వివేకానంద , భరత మాత చిత్ర పటానికి నివాళుర్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరాంరెడ్డి మాట్లా డుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వివేకానందుని ఆదర్శంగా తీసుకొని లక్ష్యం వైపు ప్రయాణించాలని యుక్త వయస్సులో యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించడానికి నిరంతరం కష్టపడి సాధించాలని సూచించారు. టీనేజ్ వయసులో గంజాయి, హెరాయిన్, కొకైన్, మార్ఫిన్ లాంటి మత్తు పదార్థాలను సేవించ రాదని. ఎవరైనా సేవిస్తే సమాచారం పోలీసులకు సమాచారం అందించాలని , సమాచారం అందించిన వారి వారి పేర్లను బహిర్గతం చేయమని పేర్కొన్నారు. ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం అంధకారమై జైలు జీవితాన్ని గడపాల్సి వస్తుందని అన్నారు. వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం అభినంద



నీయమన్నారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వివేకానం ద యువజనమండలి అధ్యక్షుడు కొండ కోటేశ్ అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్ , ఎస్ఐ క్రష్ణమా చారి, మై భారత్ ఉమ్మడి జిల్లా కో ఆర్డీనేటర్ రాజేష్, సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి, ఉప సర్పంచ్ ఓర్సు మంజులశ్రీను, కార్యదర్శి కత్తుల మధు, మేరా భారత్ అకౌంటెంట్ యాదగిరి, పలువురు ప్రజా ప్రతినిధులు, యువజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

## స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి



**నల్లగొండ .ప్రభాతవార్త. జనవరి 12** జాతీయ యువజన దినోత్సవం ,స్వామి వివేకానంద 164 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆయన అదనపు ఎస్ పి రమేష్ తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాడని, అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలలో తన బోధనల ద్వారా భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాడని అన్నారు. ఆయన ఇచ్చిన సందేశానికి ఆకర్షితులైన యువత ఇప్పటికీ ఆయన బోధనలను పాటిస్తున్నారని , జాతి నిర్మాణంలో ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందు కెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. అదనపు ఎస్ పి రమేష్ మాట్లా డుతూ నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి మీర్ అక్బర్ అలీ, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పరుశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీపు జాతలను జయప్రదం చెయ్యండి

## బయన్న

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12** జనవరి 9 నుండి 18 వరకు జరగనున్న జీపు జాతలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న కోరారు. ఆదివారం చెరుకుపెద్దుల గారి అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జీపుజాతలను జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్స్, వి బి జి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపు నిచ్చారు గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది అని అన్నారు. చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెట్టింది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబిజీ రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100 విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని



వారు ఆందోళన చెందారు అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ చట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశలవారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు,రైతు,కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ,కుమ్మరి శంకర్,దండు రవి ఆమనగంటి ఐలయ్య,బొల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన రేగట్టె

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12



నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన గోలి రామలింగయ్య రాగి పని శంకరాచారి కుటుంబ సభ్యులను నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్రెడ్డి, మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ తో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భవిష్యత్తులో వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

కట్టంగూర్ జనవరి 12, ప్రభాతవార్త,



స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సంద ర్భంగా మునుకుంట్ల వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నూకబత్తిన కృష్ణంరాజు, యూత్ ఉపాధ్యక్షు లు, మునుకుంట్ల గ్రామ సర్పంచ్ గుల్లి నరేష్, ముదుసు బిక్షపతి, ముదుసు శంకర్, చింతపల్లి రాంబాబు, పరమేష్, ప్రశాంత్, శ్రీను పాల్గొన్నారు.




# శ్రీ షిరిడి సాయిబాబా సవస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 12



నకిరేకల్ లో సోమవారం రోజు శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 50 మంది మహిళలు బాలికలు పోటీలో పాల్గొన్నారు మొదటి బహుమతి ఇరుగు రజిత. ద్వితీయ బహుమతి సిరిపురం లక్ష్మీ కళ .తృతీయ బహుమతి పెండం ధనుష .కాన్సోషన్ బహుమతులు ట్రస్ట్ తరఫున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి. ట్రస్ట్ సభ్యులు .బండారు వేణుగోపాల్. దాచేపల్లి శ్రీనివాస్. దేవరశెట్టి మధుసూదన్. బాణాల రామ్ రెడ్డి .కోట రామచక్కం. పిల్లల మరి సున్నిత. తోను పు నూరి తులసి. ఆలయ పూజారి దుర్గి మురళీధర్ శర్మ. మేనేజర్ పాల్గొన్నారు

# మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12



నార్కెట్పల్లి మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నార్కెట్ పల్లి మండల అధ్యక్షులు దంతూరి సతీష్ గౌడ్, కార్యదర్శి దుబ్బ కృష్ణ,కోశాధికారిగా నడిగోటి శీనువాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులు గౌరీదేవి నరసింహ,సలహాదారులు ముంత వెంకన్న,మాజీ అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ, సోమ వెంకటరెడ్డి, చెరుపల్లి, చెరుకుపల్లి సూర్య లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గిరి, భాష, వెంకన్న శీను తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్సై కి శుభాకాంక్షలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 12

నార్కెట్పల్లి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించి నవిష్ణుమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ. సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ చెరువుగట్టు బ్రహ్మోత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడగోజు ఎల్లా చారి, నవీన్,వేణు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 12** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఇర్యాదులను స్వీకరించారు. గతవారం ప్రజావాణి ఫిర్యాదుల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 4600 ఫిర్యాదులు పెండింగ్ లో ఉండగా, ఈ వారంలో ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు పరిష్కరించి జిల్లా అధికారులు ఈ సంఖ్యను 1699 కి తగ్గించారని, వీటి సంఖ్య వచ్చే వారం నాటికి 500 కు రావాలని, ఇకపై ప్రతివారం స్వీకరించే ఫిర్యాదులలో 60 రోజులకు మించిన ఫిర్యాదులు 100 కన్నా ఎక్కువ పెండింగ్ లో ఉండ రాదన్నారు. జిల్లా అధికారులు మండల,గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 18లోగా ముఖ్యఅతిథి సందేశానికి శాఖలు నివేదికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులకు జాబితాను ఈనెల 20 లోగా పంపించాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభయానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్ ఆదేశాల మేరకు అద్దె భవనాలలో ఉండే ప్రభుత్వ శాఖలన్ని ప్రభుత్వ భవనాల్లోకి మారాలని, 30 ప్రభుత్వ శాఖలు అద్దె భవనాలలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగాను శాఖలలో



ఖాళీ ఉన్నా చోట అద్దె భవనాలల్లో ఉన్న కార్యాలయాలను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రైతులను చైతన్యం చేయాలని, రైతులందరికీ భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, పంటల మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని, వ్యవసాయ యాంత్ర పరికారణాలను రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం సేకరణ పూర్తయినందున రైతులకు చెల్లింపులను పెండింగ్లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అదనపు ఎస్పీ రమేష్, తదితరులు హాజరయ్యారు. కాగా ఈ సోమవారం 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలు

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్



నల్లగొండ .ప్రభాతవార్త. ప్రతినిధి .జనవరి 12ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంతి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , ఎస్.సి. మరియు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ , డైరెక్టర్ శైలజ వర్చువల్ గా, ప్రారంభించడం జరిగింది నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్



సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, నల్లగొండ పట్టణంలో నడిబొడ్డున గల అటువంటి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నందు ఇక్కడ వినోదము కాలక్షేపము ఆటలు, వైద్య మరియు సలహా సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి మాట్లాడుతూ డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రెరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడినని, వయో వృద్దులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ అరుణ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారిచే నిర్వహణ చేయబడుతుందని తెలిపారు స్వచ్ఛంద సంస్థ మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ కలర్ సొసైటీ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్ సుదర్శన్ రెడ్డి సిడిపిఓ, నిర్మల చంద్రకళ ఆశ్రమంజు కతీజా , ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి నవీన్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద అడుగుజాడలో నడవాలి

### పిఏపల్లిలో ఉత్సాహంగా 20 మంది యువకులు రక్తదానం 410 మందికి ఉచిత వైద్య సేవలు అందించిన రివర్ నిమ్స్ డాక్టర్లు

### సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి,12 జనవరి ప్రభాత వార్త:** నేటి యువత సమాజంలో స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు, సోమవారం నాడు స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం నల్లగొండ రివర్ నిమ్స్, సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో గ్రామంలోని యువకులు ఉత్సాహంగా 20 మంది రక్తదానం చేయడం జరిగింది, 410 మందికి పైగా ఉచిత వైద్యం, పరీక్షలతో పాటు వారికి మందులను కూడా ఉచితంగా సరఫరా చేసినారు, అనంతరం సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నా గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందించడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు, గ్రామంలోని యువత అందరూ కలిసి ఒక గ్రూపుగా మన ఊరు మన బాధ్యత అనే నినాదంతో ముందుకు కొనసాగాలని ఆయన పిలుపు నిచ్చారు, అలా కలిసికట్టుగా గ్రామంలో యువత ముందుకు వచ్చినప్పుడే గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆయన సూచించారు, గ్రామంలోని ప్రజలకు ఎలాంటి వైద్య పరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు, జనరల్ సర్జరీలు చేయడం తో పాటు వారికి సలహాలు సూచనలు చేయడానికి నా వంతుగా సహకరిస్తానని ఆయన అన్నారు, గ్రామంలోని యువత చెడు మార్గాలలో ప్రయాణించకుండా ఎంతోమంది మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారు అడుగుజాడల్లో నడుస్తున్నప్పుడే మన తల్లిదండ్రులకు మన గురువులకు మన ఊరుకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు, గ్రామ అభివృద్ధిలో మీతో పాటు నడుసుకుంటానని సందర్భంగా తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జయశ్రీ, సర్పంచులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, హరికిషన్ నాయక్, ఉప సర్పంచ్ కట్టెబోయిన వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి అక్షిత గ్రామంలోని యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ




# నల్గొండ జిల్లా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

### 1.5 కేజీల కణితి తొలగించిన డాక్టర్ల బృందం



**నల్గొండ టౌన్ జనవరి 12, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మంగాపురం గ్రామానికి చెందిన లక్ష్మీ (40) గత 20 రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఈనెల 5న నల్గొండ జిల్లా జనరల్ హాస్పిటల్ మాతా శిశు విభాగంలో అడ్మిట్ అయ్యింది. లక్ష్మిని పరీక్షించిన డాక్టర్లు రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. కడుపు పరీక్షలో సుమారు 6 నెలల గర్భంతో సమానమైన పరిమాణంలో గడ్డ గుర్తించారు. యోని మార్గం ద్వారా పరీక్ష చేయగా బిడ్డ తలకాయ పరిమాణంలో సైజ్ గడ్డ కనిపించింది. ఈనెల 12న గర్భసంచి తొలగింపు శస్త్రచికిత్స (హిస్టరెక్టమీ) నిర్వహించారు. శస్త్రచికిత్సలో సుమారు 1.5 కిలోల బరువు గల కణితితో కూడిన గర్భసంచి తొలగించనైనది. శస్త్ర చికిత్స సమయంలో పేషెంట్‌కు 2 బాటిల్స్ రక్త మార్పిడి చేశారు. శస్త్ర చికిత్స అనంతరం పేషెంట్ పరిస్థితి సంతృప్తికరంగా ఉందని డాక్టర్ల బృందం తెలియజేశారు. శస్త్ర చికిత్సలో డా. స్వరూప రాణి (ప్రొఫెసర్),డా. విద్యా భార్గవి, డా. లావణ్య, డా. నిఖిత, డా. ప్రఖ్య, అనస్థీషియా బృందంలో డా. నేహా,డా.శ్వేత,నర్సింగ్ అధికారులు సుధా,పద్మ,రఘు తదితరులున్నారు.

# వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి



**నల్లగొండ .ప్రభాతవార్త. జనవరి 12** జాతీయ యువజన దినోత్సవం ,స్వామి వివేకానంద 164 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆయన అదనపు ఎస్ పి రమేష్ తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాడని, అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలలో తన బోధనల ద్వారా భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాడని అన్నారు. ఆయన ఇచ్చిన సందేశానికి ఆకర్షితులైన యువత ఇప్పటికీ ఆయన బోధనలను పాటిస్తున్నారని , జాతి నిర్మాణంలో ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.అదనపు ఎస్ పి రమేష్ మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి మీర్ అక్బర్ అలీ, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పరుశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. అదే విధంగా పూర్తి చేసిన వెంటనే డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది



కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. మిగిలిన ఇండ్ల ను త్వరగా పూర్తి చేసేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి జాకీర్ పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం

**గుండాల, జనవరి 12 ప్రభాతవార్త:**

గ్తుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయాలు, సన్మాన కార్యక్రమాన్ని ఎంపీడీవో చండీరాణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ పేర్లను వెల్లడిస్తూ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో చండీరాణి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సర్పంచులు ముందుండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



విద్యాధికారి అగ్గి రాములు, ఎంపిఓ సలీం, వెటర్నరీ డాక్టర్ యాకూబ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి ప్రవీణ్, స్థానిక ఎస్సై ఎం. తేజం రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

**రామన్నపేట, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలోని మునిపంపుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తెలకలపల్లి గిరి ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బిజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు యాదాసు లక్ష్మణ్ కుమార్ వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుని ఆశయ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని యువత దేశాలకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సందర్భంగా గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి యువ వికాస్



లాంటివి దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డోగిబర్తి భాస్కర్, ఏలూరు రవి, చొల్లేటి చంద్రశేఖరాచారి, బూడిద కిరణ్ సూరేపెల్లి వీరేందర్ ,సూరే పెల్లి నరేష్, మామిళ్ల రాము ,నాగేందర్, కూరెళ్ళ రామకృష్ణ చారి, మధు , కాసుకుంట్ల నరేష్, మారయ్య, ప్రశాంత్ ,మిర్యాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త:**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల పైన మక్కువ పెంచుకోవాలని రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని గుర్రాల దండి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అత్యంత ప్రమాదకరమైన డ్రగ్స్ గంజాయి లకు దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు యువకుల పైన కూడా ఉందని అన్నారు. గ్రామీణ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతో దోమతో పడతాయని తెలిపారు. ప్రతి క్రీడాకారులు తమ చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించి, యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం



క్రీడలను ప్రోత్సహించాలని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, నాయకులు పిట్టల అశోక్, మంచాల రవికుమార్, టంటం భార్గవ్, నీల తండా సర్పంచ్ బానోత్ శాంతి పాండు నాయక్, నాయకులు బుచ్చల నాయక్, వంగూరి శ్రీనివాస్, ధరావత్ సతీష్ నాయక్, జక్కి నగేష్, నరేందర్ నాయక్, రమేష్ నాయక్, కొత్త స్వామి, బిక్షపతి, కొత్త లింగం తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య నిష్కారానికి కృషి

**బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త**



:త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కాలనీలోని ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పడిన పైప్ లైన్ లీకేజీని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్, చింతపట్ల శుక్లాం చారి, పొట్ట శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కు ఎమ్మెల్యే లేఖ అందజేసిన నాయకులు

**బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త:**



మండలంలోని కొండమడుగు గ్రామంలో గల సర్వే నంబర్ 756 లో గల చండీశ్వరి కాలనీ యొక్క సమస్య పై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎండోమెంట్ కు లేఖ రాయగా దానిని సోమవారం ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వార్డ్ వార్డు సభ్యులు నాయకులతో కలిసి ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కు అందజేశారు. 756 సర్వే నెంబర్ సమస్యలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎండోమెంట్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కడెం వెంకటేష్, బొడ్డు రజిత హరిశంకర్, నాయకులు కడెం బీరప్ప తదితరులు ఉన్నారు.




# మోటె రమేష్ ను సన్మానించిన బండారు దత్తాత్రేయ



**రామన్నపేట, జనవరి 12 ప్రభాతవా**

ఎన్నికైన సర్పంచి, ఉప సర్పంచ్ లకు సన్మానం చేయతలపెట్టిన కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కురుమ యువ చైతన్య కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఉప సర్పంచ్ మోటె రమేష్ ను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా లు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బండ లింగస్వామి, మోటె మహేష్ సింగం వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ టార్చ్ ర్యాలీ విజయవంతం



**గుండాల, జనవరి 12 ప్రభాతవాగ్తుండాల**

పోలీస్ స్టేషన్ పరిధిలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని సోమవారం గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ టార్చ్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో గుండాల ఎస్సై తేజం రెడ్డి, ఎంపీడీవో చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపీఓ సలీం, ఎంఈఓ అగ్గి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం కప్ టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**గుండాల, జనవరి 12 ప్రభాతవార్త:**

వివేకానంద సేవాసమితి, రామారం ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు ఈరసరపు మహేష్ గౌడ్ అధ్యక్షతన స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ తేజం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులతో కలిసి స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామారం నడిబొడ్డున స్వామి వివేకానందుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన కమిటీ అధ్యక్షులు ఈరసరపు మహేష్ గౌడ్‌కు, కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు బబ్బూరి సుధాకర్, ఈరసరపు బిక్షపతి, కనగంటి సత్తయ్య, గ్రామ పెద్దలు మచ్చ చెన్నారెడ్డి, అట్ల నర్సి రెడ్డి, మచ్చ పెద్ద కొండల్ రెడ్డి, మరాఠి రమేష్, బైలిక మహేందర్, గ్రామ యువకులు, వివేకానంద సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, సంక్రాతి పండుగ

**డివైఎఫ్ఐ జిల్లా నాయకులుపతాని శ్రీనివాస్**

**మాడుగులపల్లి, జనవరి 12ప్రభాతవార్త**

సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని, మండలంలోని ఆగమోత్కూర్ గ్రామంలో, గ్రామ స్థాయిలో, ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలను, డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా, నిర్వాహకులు పథాని శ్రీనివాస్ మాట్లాడుతూ,పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని,ముగ్గుల పోటీల ద్వారా గ్రామస్తుల మధ్య, ప్రజల మధ్య, కుల, మత, రాజకీయ తారతమ్య భేదాలు పోయి, అందరు ఆనందోత్సవాల నడుమ, స్నేహ పూర్వక వాతావరణం లో వేడుకలు జరుపుకోవడానికి, క్రీడలు, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయని.ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు స్పాన్సర్ చేసిన దాతలు,



సర్పంచ్ అండెం రేణుక యాదయ్య లకు, భూపతి ఉషయ్య కు, పాదూరి గోవర్ధన ఆర్ ఎం పి లక్ష్మయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న వారందరికీ, సర్పంచ్ అండెం రేణుక, పాదూరిగోవర్ధన, రొండి శ్రీను, భూపతి ఉషయ్యల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.

## పులిమేడు ఆశ్రమంలో దుస్తులతో ఎమ్మెల్యే తులాబారం

**మిర్యాలగూడ, జనవరి 12 ప్రభాతవార్త**

పట్టణంలోని పులిమేడు ఆశ్రమం అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం సోమవారం అశోక్ నగర్ అయ్యప్ప ఆలయంలో జరిగింది. ఈ వేడుకలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆశ్రమం మాలదారుల ప్రతి పాదన మేరకు ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ ని తులాభారం వేయించి అంత బరువు కలిగిన కొత్త దుస్తులను స్వాములు సేకరించారు. శబరి యాత్రలో భాగంగా తాము సందర్శించే పుణ్యక్షేత్రాలలో పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు ఆశ్రమగురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాదవితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నరి స రెడ్డి,నాయకులు చిలుకూరు బాలు, ఆంగోత్ చక్ర నాయక్, అమృతా రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు,ఇంచార్జులు పాల్గొన్నారు..



## ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా మార్చాలి

**మిర్యాలగూడ, జనవరి 12 ప్రభాతవార్త**

మెప్మా రిసోర్స్ పర్సన్లు చదువురాని వారిని గుర్తించి ప్రతీ ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమములో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు చదువురాని మహిళల కోసం ఉల్లాసు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 61 వేలమంది చదువురాని మహిళలను గుర్తించామని, ఒక్కో రిసోర్స్ పర్సన్ పదిమంది టీచర్లను గుర్తించి ఒక్కొక్క టీచర్ పదిమంది చదువురాని వారికి చదువు నేర్పాలని కోరారు. ఉల్లాస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని నిర్ధారిత ఫార్మాట్ లో అప్లికేషన్ నింపాలని సూచించారు. అనంతరం మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఎస్ఎల్ఎఫ్ ఓ బి మెంబర్స్ పీడీ ని



సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ మమత, శ్రీనాథ్, మెప్మా డీఎంసీ శివాజీ, మాస్టర్ ట్రైనర్ బాలు, మెప్మా టిఎంసి బక్కయ్య,కమ్యూనిటీ ఆర్గనైజర్లు మామిడాల శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు, సతీష్, రిసోర్స్ పర్సన్స్,ఎస్ఎల్ఎఫ్ ఓబీలు చంద్రకళ సోమిదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం

**మిర్యాలగూడ, జనవరి 12. ప్రభాతవార్త:.**



భారతీయ తత్వవేత్త స్వామి వివేకానందుడు జీవితం యువతకు ఆదర్శమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక 26 వార్డులో రెండవ పట్టణ అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి 163 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి పట్టణంలోని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ గర్భకోశ వ్యాధి నిపుణులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, జనరల్ వైద్యులు పలువురికి ఆయా విభాగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడి ఆశయ సాధన కొరకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తం రెడ్డి, కరుణాకర్,సోమలింగం యాదవ్, నరసింహారెడ్డి, నాగరాజు, నర్సింహాచారి, యశోద,ధనలక్ష్మి మ తదితరులున్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలందించాలి.



మిర్యాలగూడ, జనవరి 12. ప్రభాతవార్త:.

వ్యాపార, వాణిజ్య, విద్యా, వైద్య పరంగా దినదిన అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో సోమవారం కొమ్మెర రమేష్ ఆధ్వర్యంలో ఖిఖి చెన్నపట్నం ఫిల్టర్ కాఫీఖిఖి షాపును బారాస రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి ప్రక్కన వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలందించేందుకు వ్యాపార దృక్పథాన్ని విడనాడి సేవా దృక్పథంతో ఫిల్టర్ కాఫీని అందించి పలువురి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తో పాటు శ్రీనివాస్ రెడ్డి, ఎండి షోయబ్, నాగానాయక్, క్రాంతి తదితరులున్నారు.




## డిపిఓ కు వినతిపత్రం అందచేత

**మాడుగులపల్లి, జనవరి 12ప్రభాత వార్త**



ఇటీవల మండల వ్యాప్తంగా కొలువు దీరిన నూతన సర్పంచ్, పాలకవర్గం,జి పి వర్కర్స్ మధ్య,ఒకటి రెండు గ్రామాలలో తలెత్తిన సమస్యల పరిష్కరించాలని,కోరుతూ ఇంచార్జి డిపిఓ శంకర్ నాయక్ కు తన కార్యాలయం లో, మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండేటి నర్సయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ స్థానికంగా చోటు చేసుకున్న పరిస్థులపై వించారించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట యూనియన్ సభ్యులు తదితరులున్నారు.

## హలో బీసీ చలో ఢిల్లీ జయప్రదం చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 12 ప్రభాతవార్త**



మేమెంతో మాకంత నినాదంతో ఫిబ్రవరి 20న చేపట్టిన హలో బీసీ చలో ఢిల్లీ జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలల్లో 42శాతం రిజర్వేషన్స్ పెంచాలని కోరుతూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, భీమరాజు, వెంకటేష్, గణేష్, శరత్, నాగరాజు ఉన్నారు

## అడ్డు, అదుపు లేకుండా మట్టి దందా.

**.మాడుగులపల్లి, జనవరి 12ప్రభాతవార్త**




మండలంలో మట్టి మాఫియాకు అడ్డు, అదుపు లేకుండా పోయిందని,పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పలు మార్లు హెచ్చరించిన, మట్టి దందా జోరుగా సాగిస్తున్నారని. మాడుగులపల్లి గ్రామశివారులో, మట్టి తరలింపు జరుగుతుందన్న, విశ్వస నియా సమాచారం మేరకు, సోమవారం తెల్లవారు జామున మాడుగులపల్లి శివారులో మూడు టిప్పర్లను తనిఖీ చేయగా అందులో ఎర్ర మట్టిని గుర్తించి, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, గుట్టు చప్పుడు కాకుండా ఇందుగుల శివారు నుంచి మాడుగులపల్లి తరలించి అక్రమార్జన పొందుతున్నారన్న సమాచారం మేరకు అట్టి వాహనాలైన, టీ ఎస్ 12 యూడి 5518, టీ ఎస్ 12 యూ బి 5597, టీ ఎస్ 05యూ బి 1103 అను వాహనాలపై, డ్రైవర్, రాపాని కృష్ణ, రాపాని శ్రీను, రాపాని మధు లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి

**గరిడేపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్ 19 కబడ్డీ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో సైతం ఉన్న నైపుణ్యం గల క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుంది అన్నారు. వంటి క్రీడలను నిర్వహించడం ద్వారా ప్రతిభగల క్రీడాకారులను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే యువతను, యువజన సంఘాలను రాజకీయాలకతీతంగా ప్రోత్సహించాలని కోరారు. క్రీడల ద్వారా శరీర దారుఢ్యమే కాకుండా, అందరిని ఒకే వేదిక పైకి తీసుకువస్తాయని తెలిపారు. సర్వారం గ్రామంలో జిల్లా కబడ్డీ పోటీలను



నిర్వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను ఆయన అభినందించారు. గ్రామానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా అసోసియేషన్ తరపున నైపుణ్యం గల క్రీడాకారులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల నాగేశ్వరరావు, నాగిరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, ప్రభాత వార్త:**



రాబోయే మున్సిపాలిటీ ఎన్ని కల్లో హుజూర్ నగర్ పట్టణం లోని అన్నీ వార్డులకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని జనసేన పార్టీ జిల్లా నాయకులు గాజనబోయిన సైదులు, షేక్ హస్సన్ మియా లు అన్నారు. పార్టీ అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రధా న కార్యదర్శి రామ్ తాళ్లూరీ రాష్ట్ర, జిల్లా ఇంచార్జి లు శంకర్ గౌడ్, సతీష్ రెడ్డి ల ఆదేశాలతో పార్టీ బలోపేతం చేయడమే కాకుండా ఎన్నికల్లో పోటీ చేసేం దుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపా రు.ఈ కార్యక్రమం లో అన్నివార్డ్ ల అధ్యక్షులు శీలం నాగరాజు, తోట మహేష్, తోట ఆకాష్, గున గంటి నాగరాజు, రెంటాల పవన్, బండారు మహేష్, లచ్చిమళ్ళ రమేష్, రాజేష్, ధూలిపాల ఉదయ్, సాధనాల నాగరాజు, సైదులు, మీసాల ప్రవీణ్, ముల కల పల్లి హరి, అత్కూరి సుధా కర్, అల్లా వుద్దీన్, పాశం రాంబా బు, భీమిశెట్టి రవి, కుమార్, భాస్కర్, గొనెల యశ్వంత్,వన మా అదిత్య, కొట్టు రాజేష్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

## వివేకానంద సూక్తులు అందరికీ ఆదర్శం

**గరిడేపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :**



స్వామి వివేకానంద సూక్తులు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని అందరూ వాటిని పాటించి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలవాలని గానుగ బండ మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్ అన్నారు. మండల పరిధిలోని గానుగ బండ గ్రామంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు గ్రామ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ యువతకు పూర్తి ప్రదాత, రామకృష్ణ మఠం రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వివేకానంద ప్రసంగాలలో స్ఫూర్తినిచ్చే సూక్తులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఆయన సూక్తులను ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, సత్యనారాయణ, కడారు శ్రీను, ఆకుల పుల్లయ్య నాయుడు, పాకాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేదమంత్రాలతో పూర్ణాహుతి ...... పసుపు కొట్టిన మహిళలు

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా ప్రతినిత్యం నిర్వహిస్తున్న శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ హోమం చివరి రోజు సోమవారం వేదమంత్రాలతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నరసింహ తేజ, నరసింహాల ఆధ్వర్యంలో రక్షక చక్రం ప్రత్యేక పూజలు చేసిఈ నెల 14న శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం సందర్భంగా మహిళలు పసుపు కొట్టి అనంతరం పెళ్లి కుమారుడి తంతు నిర్వహించి సంప్రదాయ సిద్ధంగా పసుపును చల్లుకొన్నారు, అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఉప్పల కృపాకర్ పొనుగోటి జంగారావు తాటికొండ వెంకటరెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త**



స్వామి వివేకానంద జయంతిని సోమవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వ హించారు, ఎస్ఐ రవీందర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, సమాజంలో అట్టడుగు వర్గాలకు చేయూత అందించాలని, యువత వారి ఎదుగుదలకు అడ్డుపడే విషయాలకు, ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వచ్చే సంవత్సరం వివేకానంద జయంతి కార్యక్రమంను ప్రత్యేక స్థలం, విగ్రహం ఏర్పాటు చేసుకొని అక్కడే చేసుకోవాలని,ఇందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతిస్తామని తెలిపారు, విగ్రహానికి అయ్యే ఖర్చును చెల్లిస్తానని సరికొప్పుల నాగేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద జయంతి ఆర్గనైజేషన్ కమిటీ సరికొప్పుల నాగేశ్వరరావు, దేవి రెడ్డి నాగిరెడ్డి, యారవ సురేష్, జింకల భాస్కర్ పట్టణ, మండల ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు , విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త**




నేరేడుచర్ల వాసవి క్లబ్ కు ఎన్నికైన నూతన కార్యవర్గం స్థానిక శివాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు, అధ్యక్షుడిగా నీలా రామ్మూర్తి ప్రధాన కార్యదర్శిగా చెరుకు రాము కోశాధికారిగా చార గుండ్ల వెంకటేశ్వర్లు గా ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి వెంకటేశ్వర్లు,ఉప్పల పుల్లయ్య నీల శ్రీనివాస్ రాచకొండ శేఖర్, జాయింట్ సెక్రటరీగా పోతిగంటి సత్యనారాయణ , పాల్వాయి గోపాలకృష్ణ కందిబండ హరిప్రసాద్ రాచకొండ రవి నోముల రామారావు తడకమళ్ళ పరమేశం,కార్యవర్గ సభ్యులుగా పారేపల్లి అశోక్ రాచకొండ రమేష్ చక్కా లక్ష్మణ్ పారేపల్లి వెంకటేశ్వర్లు వజ్రపు పెద్ద వెంకటేశ్వర్లు అనిల్ గుప్తా పాల్వాయి కృష్ణ కందిబండ నాగేశ్వరరావు లు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ లు కోటగిరి రామకృష్ణ, రాచకొండ విజయలక్ష్మి , ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా 104ఏ గవర్నర్ వీరవెల్లి సతీష్ కుమార్ క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, తాళ్లపల్లి రాము వైస్ గవర్నర్ రాయపూడి భవాని , జోన్ చైర్మన్ లుకొండూరు ఇందిరా గచ్చు రమేష్ మిర్యాల మోహన్ తేలుకుంట్ల వీరయ్య, మాజీడిస్ట్రిక్ ఇన్ చార్జి లుకందిబండ శ్రీనివాసరావు రాచకొండ శ్రీనివాస్ కొత్త లక్ష్మణ్ మాజీ అధ్యక్షులు పోతుగంటి సత్యనారాయణ, పాల్వాయి కృష్ణమూర్తి, ఊటుకూరి నటరాజ్ గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కోదండ రామాలయంలో ముగ్గుల పోటీకి విశేష స్పందన

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త**



ధనుర్మాసం, సంక్రాంతి పండుగ సందర్భంగా నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది, సంస్క ృతి సాంప్రదాయాలను పెంపొందించే విధంగా రంగురంగుల రంగవల్లులను పోటీలలో పాల్గొన్న మహిళలు వేశారు, ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలు గా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని పున్న నాగిని, మార్కెట్ కమిటీ కార్యదర్శి టి సన్నీ లు వ్యవహరించారు, ఈ పోటీలలో ప్రథమ బహుమతి పాశం నందిని, ద్వితీయ బహుమతి ఏ ప్రియాంక, తృతీయ బహుమతి తుంగతుర్తి భవాని, ప్రోత్సాహక బహుమతులు పులిజాల రంగనాయకమ్మ, గంట ఝాన్సీ, నాగులవంచ ఆకాంక్షలు సాధించారు, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త పోలా విశ్వనాథం , ప్రోత్సాహక బహుమతులను ఆలయ కమిటీ, పాల్గొన్న ప్రతి మహిళకు చెరువు సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్య లు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, ఉప్పల కృపాకర్,పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు

# అభివృద్ధి పనులకు శ్రీకారం

**రాజపేట జనవరి 12 ప్రభాతవార్త**

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాజపేట మండలం రేణిగుంట గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని, ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందుతాయని గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్ అన్నారు. సోమవారం ప్రత్యేక సమావేశం సందర్భంగా బిర్లా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. రేణికుంట గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ రేణికుంట



గ్రామపంచాయతీ వద్ద జరిగింది. ఈ సందర్భంగా రేణికుంట గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో గ్రామ అభివృద్ధి జరగాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో



వర్ధిల్లాలని గ్రామ శాఖ అధ్యక్షుడు బొద్దుల నగేష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరే మల్లయ్య, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ పోసుగోండ మధు, మాజీ ఎంపీటీసీ కోరే వీరయ్య, మాజీ ఎంపీటీసీ రాంగళ్ళ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పద్ధతిలోనే వ్యవసాయ సాగు చేయాలి - ప్రభుత్వ విప్

**ఆలేరు, జనవరి 12, ప్రభాతవార్త :**

నూతన రాయితీ యంత్రాల పద్ధతిలో వ్యవసాయం సాగు చేసి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన వ్యవసాయ యాంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంతో సాగు ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ వెంకట రమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, ఎగ్గిడి బీరప్ప, సాగర్ రెడ్డి, పట్టణ ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు,సర్పంచ్ లు కుమారస్వామి, కంతి మధు, పసుల సతీష్ రెడ్డి, ఇందూరి యది రెడ్డి, అరె ప్రశాంత్, అశోక్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ ఖేలో విజయవంతం చేయాలి :



**రాజపేట, జనవరి 12, ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి సంసద్ ఖేలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస గౌడ్ కోరారు సోమవారం రాజపేట కేంద్రంలో పత్రికా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సంసద్ కేలో మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ అసెంబ్లీ స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ వాలీబాల్ కబడ్డీ కోకో రన్నింగ్ యువత అధిక సంఖ్యలో పాల్గొని శారీరక ఆరోగ్యాన్ని క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు క్రీడా నైపుణ్యాన్ని జట్టుగా పనిచేసే తత్వం పెంపొందించుకోవాలని, నేటి ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల సంక్షేమం కోసం పని దినాలు పెంచి ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నూతనంగా విబిజి రాంజీ పథకాన్ని పార్లమెంటు బిల్లును తీసుకొని వస్తే కాంగ్రెస్ పార్టీ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమ మండల కన్వీనర్ బూరుగు శేఖర్ రెడ్డి, సర్పంచ్ కోయ మధు,కో కన్వీనర్ పోచంగళ్ళ బాబు ప్రధాన కార్యదర్శి మెందు భగవాన్ రెడ్డి, నేమిల ఉపసర్పంచ్ మార్కశివ, ఐరేని శ్రీధర్, మల్యాల భరత్ పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ

**రాజాపేట, జనవరి 12, ప్రభాతవార్త**

రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవముగా కొనసాగుతుండగా ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 14వ, తేదీ బుధవారం అత్యంత వైభవముగా నిర్వహించబోయే శ్రీ గోదా రంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆలయ కమిటీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ తాజా మాజీ సర్పంచ్ గాడి పెళ్లి శ్రవణ్ కుమార్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ సామల భాస్కర్ ఉప్పల రమేష్ బల్ల మహేష్ గోలి కిరణ్ కుమార్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాజగోపుర దాతకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ అందజేశారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి



**తుర్కపల్లి ,జనవరి 12 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంల నూతనంగా గెలిచిన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల సహకారం, సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేసి, మండలాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్, పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డి ,ఏఈలు చక్రధర్, మనోహర్ బాబు, బిక్కు నాయక్, అనంతరెడ్డి ,బిక్షపతి ,నరేష్ , ఏపిఎం రమణ ,ఏపీఓ నారాయణ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, సర్పంచులు గుగులోతు కవిత ,గుగులోతు మోతిరాం, కోమటిరెడ్డి సంతోష, భూక్య రాజారాం, జేరిపోతుల కర్ణాకర్, ధనావత్ రజిని, ధనావత్ రమేష్ ,బొత్త రాములు, పుట్ట సాయిలు ,ధూప్ సింగ్ నాయక్, వాంకుడోత్ సుధా కర్, మన్నెపు రజిత, రాగుల లక్ష్మి, భూక్య సంతోష్, చాడ భాస్కర్ రెడ్డి, శివరాత్రి లావణ్య, శీతరాజు , సోన్నాయిల రఘు, బానోతు బులి, ధరావత్ రాజశేఖర్, పాంగల పవనిత ,బనావత్ విజయ, బానోతు సతీష్ కుమార్ ,గుగులోతు బద్దు నాయక్, పడమటి సంతోష్, ధోనికేన రేణుక, సోమల వెంకటేష్, దొమ్మాట అనురాధ, తునికి లక్ష్మి, కర్రే మాధవి ,గుండ సైదులు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**

ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు సోమవారం వెంకటాపురం ఉచిత గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరాన్ని సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ ప్రారంభించారు పశువులను ఈనిన తర్వాత మూడు నెలల్లో తిరిగి చూడు కట్టించుకోవాలని కట్టని పశువులకు ఈ శిబిరంలో మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 35 పశువులకు గర్భకోష వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని, 75 గోడలకు నట్టల నివారణ మందులను మినరల్ మిక్చర్ పంపిణీ చేసినట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామచంద్రారెడ్డి, రామారావు, పాల సంఘం చైర్మన్ బిక్షపతి, పశువైద్య సిబ్బంది శేఖర్ ,శంషుద్దీన్, సూపర్వైజర్ భాను, గోపాలమిత్రలు వీరు, బాలేష్, హర్ష, ప్రవీణ్, మహేష్, పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త

# ఉచిత పశువైద్య గర్భకోశ శిబిరం నిర్వహ ణ

**ఆలేరు, జనవరి 12,ప్రభాతవార్త:**

ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ, పశువులు ఈనిన అనంతరం మూడు నెలల లోపు తిరిగి సుడి కట్టించుకోవడం ద్వారా పాడి ఉత్పత్తి మెరుగవుతుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ శిబిరంలో 40 కట్టని పశువులకు, 70 దూడలు మరియు లేగలకు ఉచితంగా మినరల్ మిక్సర్‌తో పాటు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు శికిలం కుమారస్వామి, బండి సుధాకర్, వరికుప్పల శ్రీకాంత్, మైత్రి మెరుగుమల్ల స్వామి, తుంగ శ్రావణ్ పాల్గొన్నారు. అలాగే పాడి రైతులు వట్టిపల్లి నవీన్, ఊత ప్రవీణ్, ఇక్కిరి శ్రీనివాస్, వట్టిపల్లి రాజు, కర్ణాకర్, దొంతుల వంశీ, వర్ధన్, కూళ్ళ ధీరజ్ తదితరులు హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా అవ్వాలి

**ఆలేరు, జనవరి 12, ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని శ్రీ రామకృష్ణ విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ బండి రాజుల శంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.




ఈ శిబిరంలో కళాశాల యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బండి రాజుల శంకర్ మాట్లాడుతూ, రక్తదానం మహత్తరమైన సేవ అని, ఇది అనేక మంది ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమలాకర్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంకతి రాజును సత్కరించిన రాజపేట పాలకవర్గం



**రాజపేట, జనవరి 12, ప్రభాతవార్త**

రాజాపేట గ్రామానికి చెందిన డిఆర్డిఎల్ 17వ, డైరెక్టర్ అంకతి రాజును రాజపేట గ్రామపంచాయతీ పాలకవర్గం కలిసి సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అత్యున్నత పదవి దక్కించుకున్న అంకతి రాజు తో రాజపేట ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు గౌరవాన్ని దక్కించుకుందని, ఆయన వల్ల రాజపేట ప్రజలందరూ గర్వపడుతున్నారని సర్పంచి కోయ మధు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి నమిల కేదారి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని కోవాలి

**జిల్లా కలెక్టర్, తేజస్ నంద్ లాల్ పవార్.**
**సూర్యాపేట, జనవరి 12, ప్రభాతవార్త:**

భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియాడారు. సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జిల్లా యువజన సర్వీసులు ,క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి, అన్న వివేకానందుని పిలుపు నేటి తరం యువతకు దిక్సూచి అని కొనియాడారు. విదేశాల్లో సైతం భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఆయన ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత మత్తుకోసం, మాదకద్రవ్యాల వైపు ,ఈజీ మనీ కోసం సైబర్ క్రైమ్ వైపు వెళ్లకుండా యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, నేర రహిత సూర్యాపేట గా తీర్చిదిద్దేందుకు యువత అందరూ కలిసి రావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, వివేకానంద ఉత్సవ కమిటీ చైర్మన్ నాగార్జున, కార్యదర్శి ప్రభాకర్, సభ్యులు, పుర ప్రముఖులు, యువత, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి బస్సు బస్టాండ్ లోకి వచ్చి పోవాలి

**తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ లోకి అన్ని డిపోల బస్సులు వచ్చిపోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు గతంలో తిరుమలగిరి పాత గ్రామంలో బస్ స్టాండ్ ను ఏర్పాటు చేశారు కానీ ఈ మధ్యకాలంలో బస్టాండు లోనికి బస్సులు రాకపోవడంతో నిరుపయోగంగా మారిందని దానిని ఉపయోగంలోకి తీసుకొచ్చి అన్ని డిపోల్ బస్సులు వచ్చిపోయే విధంగా ఉండాలని ఆయన అన్నారు దినదిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి ఎక్స్ రోడ్డు నుండే అన్ని బస్ సర్వీసులు హైదరాబాద్ కు వెళ్తున్నాయని అలా కాకుండా ప్రతి బస్సు పాత గ్రామంలో ఉండబడిన బస్టాండ్ లోకి వచ్చి వెళ్లాలని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సునీత కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి తిరుమలగిరి మండలం కార్యనిర్మాణ అధ్యక్షులు జమ్మిలాల్ తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ కందుకూరి లక్ష్మయ్య బత్తుల శ్రీనివాస్ ఎల్సోజు నవీన్ చారి గిలకత్తుల రాము గౌడ్ తిరుమణి యాదగిరి కందుకూరు లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉండాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,**
**ఎస్పి కే నరసింహ.**
**సూర్యాపేట, జనవరి 12, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యులు, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని జాతీయ రహదారి 65 మీదుగా ఎక్కువ వాహనాలు ప్రయాణం చేస్తున్నాయని అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే తక్షణమే వైద్య సేవలు అందించేలా అన్ని రకాల వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, తగ్గిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఫార్మసీ స్టోర్ పరిశీలించి అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, మెడిసిన్స్ అయిపోకముందే తెప్పించుకోవాలని సూచించారు. ఏరకమైన జబ్బుతో ఇబ్బంది పడుతున్న వారు ఓపి సేవలు తీసుకుంటున్నారని కలెక్టర్ వైద్యులను అడగగా సాధారణ జ్వరం, జలుబు తో ఇబ్బంది పడుతున్న వారు వస్తున్నారని వైద్యులువివరించారు. హాస్పిటల్ కు వచ్చిన సందర్శకులను వైద్య సేవలు మంచిగా అందిస్తున్నారా. మందులు ఇస్తున్నారా. అని అడగగా మంచిగా వైద్య సేవలు అందిస్తున్నారని అలాగే మందులు ఇస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ వెంట సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ లు గీత వాణి, వినయ్, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**.మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**
**..నూతనకల్.. జనవరి 12 ప్రభాతవార్త**

..స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు బజార్ చికెన్ సెంటర్ యజమాని గొడిశాల రేణుక లింగన్న గౌడ్ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. యువతలో ఆత్మవిశ్వాసం, స్నేహభావం, ధైర్యం పెంపొందించుకోవడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. స్వామి వివేకానంద జీవితం, వారి సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సునీత, ఎస్సై నాగరాజు, స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ మారగాని వెంకట్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాగం సుధీర్ రెడ్డి, సురేందర్ గౌడ్ ఉప్పల వీరు యాదవ్ బండి అనిల్, మద్ది సంజీవరెడ్డి, భూతం సాగర్, లింగరాజు, రామ్ రెడ్డి, విటల్ రెడ్డి, బోళ్ళ గణేష్,, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మహాసభను జయప్రదం చేయండి




**తిరుమలగిరి, జనవరి 12 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిమంది కార్యకర్తలు తరలిరావాలని, యువత ఎక్కువగా పాల్గొని భవిష్యత్తు రాజకీయాల వైపు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, తుంగతుర్తి మండల కార్యదర్శి పున్నయ్య, ఏఐటీయూసీ నాయకులు రాజారామ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, తిపిరాల శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి



**.తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త.**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ స్వామి వివేకానందుడు యువతకు ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడుతూ, స్వామి వివేకానంద చేసిన మంచి మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు :డాక్టర్ గుండాల మురళీధర్ ,క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేష్ నాయక్ లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ , లయన్ గిరి గౌడ్ , లయన్ గణేష్ , బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి కొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా వంగరి బ్రహ్మం

**తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త**



. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన వంగరి బ్రహ్మం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి ,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళీ, అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివ శంకర్ ,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు గార్లు సోమవారం నాడు హైదరాబాదులోని నారాయణగూడ అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంగరి బ్రహ్మం మాట్లాడుతూ పద్మశాలి సమాజం పట్ల నేను చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి బాధ్యతలు అప్పజెప్పిన నాయకులకు, నా ఎదుగుదలకు సహకరించి నన్ను రాష్ట్ర కమిటీలో నియమించిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ పద్మశాలీయుల ఐక్యతకు అన్ని రంగాలలో అభివృద్ధి కొరకు నిరంతరాయంగా కృషి చేస్తూ జాతీయ, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త:**
మండలంలోని కొండమడుగు గ్రామంలో యువజన స్ఫూర్తి ప్రదాత యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను యువజన సంఘాల జిల్లా నాయకులు గాండ్ల రవి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ , ఉప సర్పంచ్ అరిగె శ్రీధర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పెంటబోయిన భానుశ్రీ వేణు, కడిగాళ్ల బాబు, అరుముళ్ల లావణ్య శ్రీకాంత్, కనకబోయిన కిషోర్, వాకిటి అనిత హరికృష్ణ రెడ్డి, మంద భాస్కర్, బొడ్డు రజిత భాస్కర్, కడెం వెంకటేష్, కడెం



సంపూర్ణ కిరణ్, కడెం అశోక్, మాజీ వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు దేశం విజయ్, జల్లి సాయి దత్త, చిల్లగూడెం బాబు రాక్, మాదిరెడ్డి శివరాం రెడ్డి, గొరిగె వెంకటేష్, జల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలును సజావుగా నిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
జిల్లాలో కందుల కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. సోమవారం తన ఛాంబర్లో డీఎం మార్క్‌ఫెడ్‌తో కలిసి జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ (డీఎల్‌పీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు రైతుల నుంచి కందుల కొనుగోలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తూకం, నాణ్యత పరిశీలనలో పూర్తి స్థాయి పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ఫిబ్రవరి 1 నుంచి కందుల కొనుగోలు ప్రారంభించాలని సూచించారు. జిల్లాలో సుమారు 4,400 ఎకరాల్లో కందుల సాగు జరిగిందని, దాని ద్వారా సుమారు 25 వేల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. కందుల కొనుగోలు ప్రక్రియ మొత్తం



సహకార సంఘాల (సొసైటీల) ద్వారా నిర్వహించాలని ఆదేశించారు. ఒక క్వింటాలు కందులకు రూ. 8,000 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. తేమ శాతం 12 శాతం కంటే తక్కువగా ఉండే విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకొని కందులను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, మార్క్‌ఫెడ్ ప్రతినిధి జ్యోతి, డీసీఓ మురళి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

**భువనగిరి రూరల్ జనవరి 12 ప్రభాతవార్త:**
న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐలు ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు అభ్యర్థులు మందడపు శ్రీనివాసరావు, సిహెచ్ శైలజలను జనవరి 30న జరిగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు 10 వేల ఉపకార వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. సీనియర్ న్యాయవాదులు కల్లూరు రవీందర్ రెడ్డి, వంగేటి విజయభాస్కర్ రెడ్డి, మట్ట వెంకటేశ్వర్లు, భూపాల్ రెడ్డి కలిసి ఓట్లను అడగడం జరిగింది. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి కోర్టులు జిల్లాలో అన్ని కోర్టుల కు నూతన భవనాలను వెంటనే నిర్మించాలని కోరారు 36 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు లేకుండా వెల్ఫేర్ ఫండ్ లో సభ్యత్వం కల్పించాలని ఆయన కోరారు .. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు)జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి సీస శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, జిట్టా భాస్కర్ రెడ్డి, ఆకుల మల్లేశం పిడుగు ఐలయ్య, నవీన్, మేడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 12 (ప్రభాతవార్త)**



:యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, వివిధ కేసులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి, నిర్వహణపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస నాయుడు, సీఐ, ఎస్ఐతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతయ్య మృతి - కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**జిరెడ్డిగూడెం, జనవరి 12 (ప్రభాత వార్త):**
అర్వపల్లి గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మామిడి శ్రీను, 8వ వార్డు సభ్యులు లింగంపల్లి యశోద-సైదులు, వార్డు సభ్యులు సాయిని వీరస్వామి, మామిడి మల్లేష్, అలువాల రాజు, కుంభం వెంకన్న, లింగంపల్లి సీతారాములు, సాయిని యాగానందం, సీనియర్ నాయకులు బైరబోయిన మహారాజు, పోలోజు మధునాచారి తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేలకు కురుమ సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ సంప్రదాయ నినాదాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కురుమ సంఘం ఐక్యత సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ సంఘం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధిపై యువత దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కుల సంఘాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, కురుమ సంఘం అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా సంఘ కార్యకలాపాలు కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పొట్ట నరసింహ్మ కుటుంబానికి అండగా దాతల సహకారం

**బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త:**
బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పొట్ట నరసింహ్మ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి అండగా నిలుస్తున్నారు. పి ఎన్ కె టీం కాలనీవాసుల సహాయంతో 25 వేల రూపాయలు, సంజీవయ్య కాలనీ పెద్దలు. 15600 రూపాయలను పి ఎన్ కే టీం నాయకులు పొట్ట నవీన్ కుమార్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలో ఒక్కడిగా ఉండే ఆత్మీయుని కోల్పోవడం బాధాకరంగా ఉందని, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట వెంకటేశ్వర్లు, పొట్ట మహేష్, మంచాల లింగస్వామి, పొట్ట భాస్కర్, గోల్కొండ మహేష్, శ్రీనివాస్, అశోక్, రాజు, వెంకట్, రాజు, కృష్ణ ,ప్రేమ్, టిల్లు, లింగం, వినయ్, శ్రీకాంత్, నాని, శ్రీకాంత్, చిన్ను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటర్ల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ నెల 13వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రకటించి, అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన అనంతరం పరిష్కరించి ఈ నెల 16వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు సంబంధించి ప్రింటింగ్ ప్రెస్‌లను గుర్తించడం వంటి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ చేసేలోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు జనవరి 12 ప్రభాతవార్త:**
ఆత్మకూర్ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలుజాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద 164వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్ ,వార్డు సభ్యులు బూడిద శేఖర్ గౌడ్, రాగటి మత్స్యగిరి, గట్టు విశాల్, ఎలగందుల సైదులు, కొంగరి పుష్ప, రంగా సంధ్యారాణి, తవిటి శైలజ, కూరెళ్ల అనిల్ ,. గ్రామ కారోబార్ కూరెళ్ల కిష్టయ్య, సిబ్బంది కలవాల లక్ష్మయ్య, ఉగ్గే నరేష్, మజ్జిగ రాంబాబు, తవిటి రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ గోదా అమ్మవారికి పంచామృత అభిషేకం

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 12,ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసం 28వ రోజు సోమవారం ఉదయం శ్రీ గోదా అమ్మవారికి శ్రీ కృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి, పంచామృత అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆరిగింపు ,మంగళ శాసనం, పాసుర తాత్పర్యం, తీర్థ ప్రసాద వినియోగం జరిపించారు .ఈ కార్య క్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, రంగా చార్యులు, యరగాని గురవయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, సత్యనారాయణ, వీరస్వామి,ప్రమోద్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మి, పుష్పలత, సావిత్రమ్మ,విజయలక్ష్మి, నవిత,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త**

నేరేడుచర్ల వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 13న మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి సోమవారం తెలిపారు. స్థానిక వెంకట్రామ థియోటర్ వీధిలో ఉదయం 1030 గంటలకు నిర్వహిస్తున్నందున ఆసక్తిగల మహిళలు హాజరు కావాలని కోరారు. ముగ్గల పోటీల్లో పాల్గొనే మహిళలు ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని సూచించారు, ఆసక్తి కల బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దివ్యాంగు లకు ప్రాధాన్యత ఇవ్వాలి



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 12,ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ పట్టణంలో పేదల కోసం కేటాయి స్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు ఇవ్వాలని పలు వురు దివ్యాంగులు కోరారు. పట్టణంలోని టౌన్ హాలు లో దివ్యాంగుల సంఘం సమావేశం లో పాల్గొని వారు మాట్లాడుతూ ఇ ప్రభుత్వ పథకాల రిజర్వేషన్ల ప్రకారం దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు లో భాగంగా ఇందిర మ్మ ఇళ్లు అర్హులైన దివ్యాంగుల కు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలి అన్నారు. ఈ సమా వేశంలో దివ్యాంగుల సంఘం నాయకులు కాలం శ్రీనివాసరావు పొనుగుపాటి లక్ష్మణరావు బం టు పుల్లయ్య. ఇందిరాల పిచ్చ య్య నందిగామ పాపయ్య ఇసాక్ వీరలక్ష్మి వెంకటేశ్వర్లు, రాంబాబు లు పాల్గొన్నారు

## ఓటర్ తుది జాబితా విడుదల

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త**



నేరేడుచర్లపురపాలక సంఘ కార్యాలయం లో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా సోమవారం పురపాలక సంఘం పరిధిలో 15 వార్డుల తుది ఓటర్ జాబితాను విడుదల చేశారు , ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూజాబితాను పురపాలక సంఘ కార్యాలయం లో అందుబాటులో ఉంచుతామని. ప్రజలు అందరుతుది ఓటర్ జాబితాను పరిశీలించు కోవాలని కోరారు,

## సభ్య సమావేశానికి నేతల బూతుల మెసేజ్

**పాలకవీడు,జనవరి,12, ప్రభాతవార్త**



కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నేతల బూతుల మాటలతో సభ్య సమాజం తలదించుకుంటుంది సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్య ఇటీవల కాలంలో పత్రికల్లో టీవీ ఛానలల్లో సోషల్ మీడియాలో సభ్య సమాజానికి రాజకీయ నేతల బూతులు మెసేజ్ పంపిస్తున్నారని ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరంగా దాపురించిందని తెలంగాణ నేతలు యువ సమాజానికి ఏమి సందేశమిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో బూతులు మాట్లాడమే నాయకుడికి ఆభరణంగా మారిందని, మాటకు ముందు ఒక బూతు... మాట తర్వాత ఒక బూతు మాట్లాడుతూ నేతలు సమాజాన్ని బూతుమయం చేస్తున్నారు అని కమ్యూనిస్టులు మిహా మిగతా వారు బూతు మాటల్లో పోర్లాడుతున్నారని గతంలో ఈ రాష్ట్రానికి ఎన్టీ రామారావు వైయస్ రాజశేఖర్ రెడ్డి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రులుగా కొనసాగిన సంద ర్భంగా ఇలాంటి నీచమైన భాష ఉపయోగించ లేదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని పట్టుకొని అరే బట్టేబాజ్ అని ఒక జాతీయ పార్టీ నాయ కుడు పార్లమెంటు సభ్యులు సంబో ధిస్తున్నాడని, పీకనీకి అసెంబ్లీకి వచ్చినవా అని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడుతున్నారని, ఇక కేటీఆర్ నోటికి తలుపు తాళం ఉండదని, మహిళా నాయకురాళ్లు కూడా ఇదేవిధంగా మాట్లాడుకోవడం అత్యంత శోచనీయమని భావితరాలకు మీరు ఏమి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పై బూతు నాయకులు ప్రతిరోజు వామపక్ష పార్టీల కార్యాలయాలకు వెళ్లి ఒక గంట సేపు మాట్లాడడంలో శిక్షణ తీసుకోవాలని మంచి మర్యాద వ్యక్తిత్వం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు.

## యువత చైతన్యానికి స్ఫూర్తి స్వామి వివేకానం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి12, ప్రభాత వార్త :**



యువత చైతన్యానికి స్ఫూర్తి స్వామి వివేకానంద అని వివేకా నంద కమిటీ అధ్యక్షులు డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వా మి వివేకానంద 163 వ జయం తిని పురస్కరించుకొని సోమ వారం జాతీయ యువజ దినో త్సవం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో మెయిన్ రోడ్ లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పట్టణ ప్రముఖులు, నాయకులతో కలిసి పూలమా లలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడు తూ స్వామి వివేకానంద ఆలో చనలు, జీవితం స్ఫూర్తి గా తీసు కొని యువత రాణించాలని కోరారు. సీఐ చరమంద రాజు మాట్లాడుతూ యువతకు ఆద ర్శంగా ప్రపంచ మేధావిగా గుర్తిం పు పొందిన స్వామి వివే కానంద ఆశయం ఆలోచన ఎంతో గొప్ప వని అన్నారు, నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువ చైతన్యాన్ని నింపుకొని సమాజ, దేశ సేవకు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో గుండా రమేష్, కుక్కడపు రామ్మోహన్ రావు, తన్నీరు మల్లికార్జునరావు, అంక తి అప్పయ్య, పి ఎస్ టి లక్ష్మారె డ్డి, ఎల్లావుల రాములు, కొండ హరీష్ గౌడ్, జక్కుల వెంకటేశ్వ ర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, బచ్చు రామారావు, గూడెపు శ్రీనివాస్, పాలకూరి బా బు, విశ్వకాంత్, పొనుగుపాటి వాసుదేవరావు బొంత రామిరెడ్డి, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## రాయినిగూడెంలో ముగ్గుల పోటీలు

**గరిడేపల్లి జనవరి 12, ప్రభాతవార్త :**



మండల పరిధిలో రాయని గూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలను సోమవారం గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆలోచనలకు వారు వేసే రంగవల్లులే ప్రతిబింబాలుగా నిలుస్తాయని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో నైపుణ్యంతో పాటు, సంస్క ృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సంస్క ృతితో పండగల ప్రాధాన్యత తగ్గిపోతుందని నేటి యువత సంస్క ృతి సంప్రదాయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల్ దూరి సందీప్, గుండు అశోక్, కరుణాకర్, వీరబాబు, పంచాయతీ కార్యదర్శి సునీత, గుండు నరసింహారాజు, కోలా సంధ్య, నాగమణి, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టార్చ్ ర్యాలీ

**నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త**

సీఎంయిఎస్ కప్ టోర్నమెంట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈనెల 13న టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నటు ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వ హిస్తున్నందున ప్రతి ఒక్కరు భాగస్వాములై పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఓటరు జాబితా సిద్ధం

### మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, ప్రభాత వార్త :** రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని 28 వార్డుల ఓటర్ జాబితా తహసిల్దార్, ఆర్డిఓ, మున్సిపల్ కార్యాలయ ముల నోటీస్ బోర్డులలో పెట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రక టించారు. ఇటీవల వెలువరించి న ఓటర్ లిస్టులో అభ్యంతరా లను పూర్తిగా పరిశీలించి నూత న ఓటర్ల లిస్టు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. కావున ఓటర్లందరూ తమ ఓట ర్ లిస్టులలో పేర్లను సరిచూసుకో వాలని ఈ సందర్భంగా కోరారు

## సిపిఎం నాయకులు అక్కులకు నివాళి

**పాలకవీడు జనవరి 12, ప్రభాత వార్త**



గుడుగుంట్ల పాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు గుడ్డేటి అక్కులు దశదినకర్మ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుళ్ల నగేష్ మరియు నాయకులు అభిమానులు ప ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మాజీ సర్పంచ్ అక్కులు జీవితం ఆదర్శ ప్రాయం ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు నగేష్ మాట్లాడుతూ అక్కులు జీవితం ఆదర్శప్రాయమని వారు కొనియాడారు సిపిఎం పార్టీ నాయకునిగా గ్రామ సర్పంచిగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని వారు అన్నారు ఎర్రజెండా నీడన నీతిగా నిజాయితీగా పనిచేసిన వ్యక్తిని తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఆయన చిత్తశుద్ధిని మరువలేని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నగేష్ సిపిఎం మండల కమిటీ సభ్యులు పగడాల మల్లేష్ గుర్రం ధనమూర్తి ఎర్రెడ్ల మల్లారెడ్డి దిద్దుకుంట్ల పురుషోత్తం రెడ్డి దొరికొండ వెంకటేశ్వర్లు దిద్దకుంట్ల రాంరెడ్డి యేసు రత్నం పాతూరు శ్రీనివాసరావు కుంకు తిరుపతయ్య మోదాల నరసింహ మోదాల నాగరాజు దామినేని బాబు వీరభద్రం పాల్గొన్నారు.

## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 35 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అందులో రెవెన్యూ శాఖకు 22, సివిల్ సప్లై శాఖకు 6, గ్రామీణాభివృద్ధి శాఖకు 2, స్పెషల్ డిప్యూటీ



కలెక్టర్‌కు 2, అలాగే సర్వే ల్యాండ్స్, వ్యవసాయ, మున్సిపాలిటీ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున వచ్చినట్లు తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, ఆర్డీవో కృష్ణారెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**



:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రంలో సోమవారం శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజామునే వేలాదిమంది భక్తజనులు కొండపైకి చేరుకొని గిరిప్రదక్షి ణ చేయగా, ఆలయ దేవస్థానం ఈవో దోర్భల భాస్కర శర్మ కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీ స్వామివారి నామస్మరణతో భజనలు మార్మోగగా, యాదగిరి కొండ భక్తితో పులకించిపోయింది. కొండపై శ్రీ స్వామివారికి శతఘటాభిషేకం ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు సహా అర్చక బృందం పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ అలంకారాలతో, పవిత్ర జలాలతో నింపిన ఘటాలతో స్వామివారికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు, అభిషేక జలాన్ని భక్తులపై చల్లారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు.

# ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహన

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించి, పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే లక్ష ్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల మాదిరిగా కాకుండా, అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా విద్యనభ్యసించేలా, సకల సౌకర్యాలతో ఈ పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 79 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాగా, 18 పాఠశాలల్లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెల కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవతో పనులను పర్యవేక్షి ంచి, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ, జిల్లాలో భువనగిరి మరియు ఆలేరు నియోజకవర్గాల్లో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు డే కేర్ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 12, ప్రభాతవార్త:**



వయోవృద్ధులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డేకేర్( వృద్ధుల ఆనంద నిలయం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో దివ్యాంగులు వయవృద్ధులు ట్రాంజెండర్స్ సాధికారత శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రణామం వయోవృద్ధుల డే కేర్ సెంటర్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు నాలుగు గోడల మధ్యలో ఉండకుండా నలుగురితో కలిసి కాసేపు కాలక్షేపం చేయడం కోసం డెకేర్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లో ఆట వస్తువులను న్యూస్ పేపర్లను, స్ఫూర్తి దయకమైన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు సహకారం అందించడం స్వాగతిస్తున్నామన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్ పర్సన్ ఇరుగు కోటేశ్వరి, తోట శ్యామ్, న్యాయవాదులు శశిధర్, రమాదేవి సీనియర్ సిటిజెన్లు హమీద్ ఖాన్, విద్యాసాగర్, గుండా రమేష్ పాల్గొన్నారు.

## చైనామాంజా అమ్మితే కఠిన చర్యలు

**చైనామాంజా అమ్మకాలపై పోలీస్ ఉక్కుపాదం,**

**.సూర్యాపేట, జనవరి 12, ప్రభాతవార్త:**

జిల్లాలో చైనా మాంజా అమ్మకాలు పూర్తిగా నిషేధించడం జరిగిందని వీటిపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా నిఘా ఉంచి ఉక్కుపాదం మోపుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, అక్రమంగా చైనా మాంజా అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులపై ఆరు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు ఆడుకునే గాలిపటం కు సీసపు దారంతో కూడిన చైనా మాంజాను ఉపయోగించడం వల్ల ప్రయాణ సమయంలో వ్యక్తుల మెడకు, పక్షులకు తగిలి ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని తెలిపారు, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఇలాంటి వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు ఎవరైనా చైనా మాంజా అమ్ముతూ పట్టుబడినట్లైతే అలాంటి వారిపై సస్పెక్ట్ షీట్స్ నమోదు చేయడము, బైండోవర్ చేయడం లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా చైనా మాంజా అమ్మకూడదని, తల్లిదండ్రులు పిల్లలకు కొనివ్వకూడదని, జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ. ఫిర్యాదుదారుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఫోన్ ద్వారా పోలీస్ అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ నరసింహ్ ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను తెలుసుకుని పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని పోలీస్ అధికారులకు లకు సూచించడం జరిగింది. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ. ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**తుంగతుర్తి. జనవరి 12 (ప్రభాత వార్త):**




రిటైర్డ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సెక్రెటరీ దండ శ్యాంసుందర్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను తెప్పించుకొని పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు. రెండేళ్లుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ను అన్నింటిని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు లక్షి ్మ కాంత్ రెడ్డి, కొండేటి రవీందర్ రెడ్డి, బందు కృష్ణయ్య, తాళ్లపెల్లి యాదగిరి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, కాసం మల్లయ్య, మాధవరావు, ఇంద్రసేనారెడ్డి, పులుసు పుల్లయ్య, చిత్తలూరి లింగయ్య, దాసు, సోమయ్య, కరుణాకర్, పురుషోత్తం, లలిత, లాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**సూర్యాపేట టౌన్, జనవరి 12, ప్రభాతవార్త:**

క్రీడలు శరీరక ధృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జె ఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చిన్నతనం నుంచి క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలో పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రికెట్ స్టేడియాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని ఈ స్టేడియంలో రెండు గంటలకు ఉదయం 900 రూపాయలు, నైట్ 1100 అని, మూడు గంటలకు ఉదయం 1300 రూపాయలు నైట్ 1600 అని ఈ అవకాశాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మధు గౌడ్, సలిగంటి నాగయ్య, సలిగంటి ఉప్పలయ్య, నిమనగోటి వెంకట్, రవీందర్, సత్యం, నరేష్, మధు, సత్యం, పోలగాని ఉపేందర్, ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ....

**.. కోదాడ, జనవరి 12, ప్రభాతవార్త :**

గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వారు మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలు నిరంతరం బాధితులకు అండగా ఉంటున్నారని, అటువంటి వారిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు అనంతరం స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి బాధితుల దగ్గరికి వెళ్లి వారికి భరోసా



కల్పించారన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 375 మంది బాధితుల పక్షాన కోర్టులో పోరాటం చేస్తామని తెలిపారు. మల్లయ్య ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ఆయన పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చొరవతో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, 100 పడకల ఆసుపత్రి, విశ్వవిద్యాలయాలు, రైతులకు లిఫ్టులు వంటి అభివృద్ధి పనులతో రాష్ట్రంలోనే కోదాడ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యడవల్లి బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, అంబడికర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యూరియా నిలువలుసరిపడా ఉన్నాయి :ఏ డి ఏ

**మునగాల ,జనవరి 12, ప్రభాతవార్త**

:మునగాల మండలంలో యూరియా నిలువలు సరిపడే ఉన్నాయని కోదాడ ఏడిఏ ప్రశాంతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునగాల మండలంలోని ఎరువుల దుకాణాలను స్టాక్ వివరాలను పరిశీలించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 5063 బస్తాల యూరియా రైతులకు అందుబాటులో ఉంది అని అన్నారు .అన్ని సహకార సంఘాలలో, ప్రైవేటు డీలర్ల దగ్గర రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా



అవసరమైన మేరకు యూరియా కొనుగోలు చేయాలని, మార్క్ఫెడ్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ సీజన్ కు యూరియా సమయానికి తగ్గట్టుగా సరఫరా అవుతుందనితెలిపారు. ఎలాంటి కొరత లేదని కొరత రాదని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం .రమ్య తేజ, మునగాల సహకార సంఘ కార్యదర్శి బసవయ్య, డీలర్లు చలసాని ప్రసాదరావు, యుగంధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ లూటీ రాజ్యం - పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తుంది...

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ .....

**కోదాడ, జనవరి 12, ప్రభాతవా ర్త**

రాష్ట్రంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాలయాపన తప్ప ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నారని మాజీ ఎమ్మెల్యే యాదవ్ ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కోదాడ మండల పరిధిలో గెలుపొందిన టిఆర్ఎస్ అభ్యర్థులకు సోమవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రం బాగుందని ప్రజలు భావిస్తున్నారని, అదే తీర్పును ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్పష్టంగా ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని గ్రహించి కోట్ల రూపాయల దోపిడీకి తెగబడుతున్నారని, సమస్యలపై ప్రశ్నించిన వారిపై పోలీసులను ప్రయోగిస్తూ లాఠీలతో సమాధానం చెప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ రాజ్యం, పోలీసుల లాఠీ రాజ్యం



నడుస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు సహా అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కనీసం యూరియా కూడా సకాలంలో అందించలేకపోతున్నారని, రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు యూరియా ను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ తమ ఆదాయంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. గాలి మోటార్లలో తిరుగుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకునే ఉత్తమ్ దంపతులకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎప్పుడూ వందల కోట్ల అభివృద్ధి చేశామని చెప్పే వారి మాటలు ఉత్తుత్తి మాటలేనని అన్నారు. వారు చేసిన మోసాలకు ప్రతిఫలంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మెజారిటీ స్థానాలు అప్పజెప్పి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. స్థానిక సంస్థల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీ పై ఆదరణను చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించకుండా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం లో ఎప్పుడూ ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. హామీల అమలుకు చేతకాని కాంగ్రెస్ పార్టీది మాటల ప్రభుత్వమైతే, గత పదేళ్లుగా అన్ని వర్గాలను ఆదుకుంటూ అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వమే చేతల ప్రభుత్వమని కొనియాడారు. రాజకీయ జీవితంలో గెలుపోటములు సహజమని, ఓటమికి కృంగిపోవద్దని, ఓటములు లేకుండా విజయాలు సాధ్యం కాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో రాబోయే ప్రతి ఎన్నికలో గులాబీ జెండా ఎగరేలా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## యువతకు పూర్తి ప్రదాత స్వామీ వివేకానంద

**రాజాపేట జనవరి 12 ప్రభాతవా**

య్తువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ఆయన ఆశయ సాధన అయిన రాజకీయ వ్యవస్థ మారాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని ఎ.ఎస్సై. ప్రకాష్, రాజాపేట సర్పంచి కోయ మధు లు అన్నారు. సోమవారం ..స్వామి వివేకానంద .. జయంతి సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరగగా ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడారు. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ, సీనియర్ సిటిజన్ ఫోరం మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్, బూర్గు మహేందర్ రెడ్డి, ఉప సర్పంచి నమిల కేదారి, తాజా మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్తా, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలా మహేందర్ గౌడ్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, యువకులు, డాక్టర్ భోగ జ్ఞానేందర్, బిజెపి పట్టణ అధ్యక్షులు శంకర్, డాక్టర్ చింతల రవి, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మాధవరం గ్రామం లో ఘనంగా ముగ్గుల పోటీలు



**మునగాల, జనవరి 12, ప్రభాతవార్త :**

వాసవి క్లబ్ గ్రేటర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలునిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల లో భాగమైన ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థి పంచమి బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికిప్రోత్సాహకంగాబహుమతులను అందజేశారు. పల్లె సంస్కృతి సాంప్రదాయాలు గౌరవించడం పండుగలపైనే ఆధారపడి ఉందన్నారు. పండగల సమయంలో సమిష్టిగా కలవడం ఆనందోత్సవాల మధ్య వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ రీజినల్ సెక్రటరీ కాపర్తి మణికంఠ కుమార్ , మునగాల మండల వాసవి క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి ప్రవీణ్ ,సెక్రటరీ కందిబండసతీష్ ట్రెజరర్ బ్రహ్మదేవర అఖిల్ , మండల ఆర్యవైశ్య మహిళలు కందిబండ పద్మ, చిల్లంచర్ల శ్రీదేవి,కందిబండ నర్మదా , కందిబండ సంగీత, చల్ల రజిని, బ్రహ్మదేవర నందిని, గ్రామ ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శివభక్తి దీక్ష మాలాధారణ



**మునగాల ,జనవరి 12, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం సుమారు 30మంది శివభక్తులు మాలాధారణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ భక్తి లో భాగంగా గ్రామంలో ఆలయంలో నిత్యం పూజలు చేస్తూ విముక్తిని పొందేందుకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు మాలాధారణ చేసినట్లుతెలిపారు. మాలధారణతో భక్తితో పుణ్యప్రాప్తిలభిస్తుందన్నారు. తొలుత శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మాలాధారణ చేసి శివ భక్తులుగా వస్త్రాలు ధరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు హాజరయ్యారు.

## పండగలు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

**మునగాల, జనవరి 12 , ప్రభాతవార్త :**



సంక్రాంతి సెలవులకు ఊర్లు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన ఇండ్లకు దొంగలు టార్గెట్ చేసి దొంగిలిస్తారని దానికి ఇంటి యజమాని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఊర్లకు వెళ్లేవారు సోషల్ మీడియాలో వెళుతున్నట్లు వీడియోలు వైరల్ చేయొద్దు అన్నారు. విలువైన బంగారు ఆభరణాలు నగదు భారీ మొత్తంలో ఇండ్లలో ఉంచరాదన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా జాగ్రత్త పడినట్లయితే దొంగతనాలను అరికట్టవచ్చున్నారు.

## గోనె సాల్మన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి



**జాజిరెడ్డిగూడెం, జనవరి 12 (ప్రభాతవార్త):**

టీయూపీసీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, ప్రభుత్వ అధికారులు స్పందించేలా కీలక పాత్ర పోషిస్తున్నారని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కోఆర్డినేటర్ పాస్టర్ కే.లోతు చంద్రశేఖర్ పేర్కొన్నారు. క్రైస్తవ సమాజానికి విశేష సేవలు అందిస్తూ, మారుమూల ప్రాంతాల్లో సేవ చేస్తున్న పాస్టర్లను గుర్తించి ప్రోత్సహిస్తున్న గోనె సాల్మన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అర్వపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సి.దామోదర్ పాల్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జి.జాషువా, కోట యాకోబు, ఎం.ఏ.బ్రా, ఆర్.డానియలు, టీ.జీవరత్నం, కె.ఏసుపాదం, బాలస్వామి, ఏసురత్నం, అబ్రహాము తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు - వివేకానంద స్ఫూర్తితో సేవా

**జాజిరెడ్డిగూడెం, జనవరి 12 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచానికి కావాల్సింది ఉక్కు పిడికిలిలా నిలబడే యువసైన్యమేనని, రాజకీయాలు మరియు పరిపాలనలో యువత రాణించినప్పుడే దేశం, సమాజం సరైన దిశలో ముందుకు సాగుతుందని అన్నారు. స్వామి వివేకానంద బోధించిన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని యువతలో నాటుతూ, ఆ స్ఫూర్తితో ప్రజాసేవే లక్ష యంగా పాలన సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీరవోలు నవీన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వల్లాల ఖాజా, వార్డు సభ్యులు బొల్లం సైదులు, కుంభం సత్తయ్య, కొప్పుల సత్తిరెడ్డి, నర్సింగ లింగయ్య, రింగు నరహరి, బోయపల్లి వీరయ్య, పోల్లబోయిన వెంకన్న, రేణికుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

**తుంగతుర్తి. జనవరి 12.**

అన్నారం గ్రామంలో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్ సంక్రాంతి క్రీడోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అండెం ఫౌండేషన్ డైరెక్టర్ అండెం వెంకట్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని, క్రీడలు గ్రామీణ ప్రజల మధ్య ఐకమత్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల సరిత, వార్డు సభ్యులు బోర లింగయ్య, చిరంజీవి, జానకమ్మ, మరికంటి శ్యామ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొన్నాల సృజన్, బాలె కమలాకర్, రమేష్, శ్రీనివాస్, పోతురాజు, శేఖర్, హరీష్, అనిల్, చంద్రు, సురేష్, రాయుడు, అనిల్, దేవసహాయం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుడు మేడి సంపత్ తండ్రి బిక్షం సంస్మరణ

జాజిరెడ్డిగూడెం, జనవరి 12 (ప్రభాత వార్త): అర్వపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు మేడి సంపత్ తండ్రి బిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం అర్వపల్లిలోని మినీ ఫంక్షన్ హాల్‌లో బిక్షం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభలో గ్రామపంచాయతీ పాలకవర్గం, నాయకులు, గ్రామస్తులు పాల్గొని బిక్షం గ్రామానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సైదులు, మామిడి మల్లేష్, బింగి శ్రీకాంత్, మధు, మధుసూదన్, శ్రీను, ఏ. నాగరాజు, సీతారాములు, పలువురు వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు

## భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు వివేకానందుడు

**తుంగతుర్తి. జనవరి 12.**




దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ్నమతచాటి చెప్పిన మహనీయుడు స్వామీవివేకానందదని యువజన సంఘం నాయకులు అన్నారు . సోమవారం వివేకానందుని 164 వ జయంతి సందర్భంగా నివాళులర్పించి వారు మాట్లాడుతూ జీవితమంత యువత ను చైతన్యవ న్తుల్ని చేస్తూ స్ఫూర్తి నిచ్చేవారని అన్నారు. యువత స్వామి వివేకాఆనంద అశయాలతో ముందుకుసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ ,మాజీ సర్పంచ్ ఉప్పలయ్య,సైదుల, నాయకులు జేసీ రెడ్డి, రామకృష్ణ,ద్ది సైదులు, రాంబాబు, మహేందర్,శేఖర్ తదితర యువజన సంఘాల సభ్యులు. క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**మద్దిరాల/ జనవరి 12: ప్రభాత వార్త**

:ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుఅన్నారు సోమవారం మండల కేంద్రంలోని 20 లక్షల రూపాయలతో నిర్మించిన పల్లె దవఖానను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు సంతోషాలతో ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంపాక నాగరాజు మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల ఆవిల మల్లు యాదవ్ డిఎంహెచ్ఓ వెంకటరమణ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి డాక్టర్ ఆశ్రిత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేయాలి

పరకాల జనవరి 12 (ప్రభాత వార్త

)పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసేలా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మాజీ ఎంపీ, హన్మ కొండ జిల్లా ఇన్‌చార్జ్ డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.సోమవారం పరకాల పట్టణంలోని మహాదేవ కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో హన్మ కొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డా. సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ పరకాల ప్రాంతం ఎప్పటి నుంచో బీజేపీకి కంచుకోటగా ఉన్నదని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతంలో మున్సిపల్ ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. జిల్లా నాయకత్వం నిత్యం పరకాలలోనే ఉండి ఎన్నికలను పర్యవేక్షి స్తుందని తెలిపారు.మున్సిపాలిటీ గెలుపుకోసం ప్రతి వార్డుకు ఇన్‌చార్జులు నిరంతరం అక్కడే ఉండి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో బీజేపీ విధానాలను విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీకి పబ్లిసిటీ ఎక్కువ, పని తక్కువ అని బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. గాంధీ పేరును కళంకితం చేసింది డూప్లికేట్ గాంధీలేనని ఎద్దేవా చేశారు.జీ-రాంజీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్టు తెలిపారు. ఆదివాసులకు 150 రోజుల పని కల్పించడం సంతోషకరమన్నారు. గతంలో ఉపాధి హామీ నిధులు ఆరు నెలలకు చెల్లించేవారని, బీజేపీ ప్రభుత్వం 15 రోజుల్లోనే చెల్లిస్తున్నదని చెప్పారు.

ఈ కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి,ఆర్పి జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి ,సంఘ పురుషోత్తం, ఎర్ర రామన్న ,బాసాని సోమరాజు, మార్త బిక్షపతి, మేకల రాజవీరు, కుక్కల విజయ్ కుమార్ ,దంచనాల కిరణ్, పైండ్ల రంజిత్, గాజుల రంజిత్, వెలిశెట్టి శారద, పావుశెట్టి సునీత, బూత్ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, సాదు మధుకర్, ఉపేందర్ రెడ్డి, మరాతి నర్సింగ్ ,సారంగ నరేష్ ,సంగా నరేష్, తడక విక్రం, బీరం రాజిరెడ్డి ,ఉడుత చిరంజీవి, నరేందర్, దాసరి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వెల్దండి హేమంత్, ఏకు కృష్ణ, చిద్రికా అశోక్ ,తడక పూర్ణచందర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానందుడు

**పరకాల జనవరి 12 (ప్రభాత వార్త)**



దేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానంద అని సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ పేర్కొన్నారు.సోమవారం సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశభక్తుడు ఆధ్యాత్మిక భావాలు కలిగిన బోధకుడు అన్నారు.ప్రపంచానికి భారతదేశ సంస్కృతిని చాటిన మహనీయుడు అన్నారు. భారతదేశానికి మార్గదర్శి స్వామి వివేకానంద అని అన్నారు. యువత సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి ఆచరించాలని చెప్పారు. పెడదోవ పడుతున్న యువతను సరైన మార్గంలో పెట్టేందుకు వివేకానందుడి సూక్తులు తోడ్పడతాయన్నారు.యువత ఫలితాలు అందుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. అజ్ఞాన, అంధకారం వైపు వారు పయనిస్తే అంతా ముళ్ళబాటే అవుతుందన్నారు. సుస్థిరమైన సంకల్పంతో ఏ పనినైనా ఆచరిస్తే ఆ క్షణమే విజయం ఎదురొచ్చి స్వాగతం పలుకుతుందనే విషయాన్ని నేటి యువత గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ , మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పల్నాటి రాజేందర్, శ్రీధర్, అశోక్,నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 12**

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 28,03,248/ రూ. విలువైన కళ్యాణలక్షి ్మ-షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల చేతికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పేద మరియు బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ సర్పంచులు, గారె సాహెంద్ర బిక్షపతి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడింది.

## తప్పిపోయిన యువకుడి మృతదేహం లభ్యం

భీమదేవరపల్లి: జనవరి 12 (ప్రభాతవార్త) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామ శివారు గుమ్మి గుట్ట వద్ద సోమవారం యువకుడి మృతదేహం లభ్యమైంది. ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల అశోక్ (19) గత ఆరు రోజులుగా కనిపించకుండా పోయిన విషయం తెలిసిందే. జనవరి నెల 6వ తేదీన కొత్తకొండ గ్రామంలోని ఎరువుల దుకాణంలో అతడు కొనుగోలు చేసిన దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో నమోదై సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అశోక్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, బంధువులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం మంచినీళ్ల బండ తండాకు చెందిన గొర్రెల కాపరులు గుమ్మి గుట్ట ప్రాంతంలో దుర్వాసన రావడంతో పరిశీలించగా యువకుడి మృతదేహం గుర్తించారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులకు, ముల్కనూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న ముల్కనూర్ ఎస్సై రాజు మృతదేహాన్ని చూసి బాగా కుళ్ళిపోయి పురుగులు ఉండటంతో మృతదేహానికి సంఘటన స్థలంలోనే శవపరీక్షలు నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.

## స్త్రీ శక్తి భవనానికి సొంత స్థలం బహుకరించిన గుర్రంపోడు ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి



**గుర్రంపోడు,జనవరి 12, ప్రభాతవార్త:**
గుర్రంపోడు మండల కేంద్రంలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి స్థల సమస్య ఏర్పడిన నేపథ్యంలో, గుర్రంపోడు ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనానికి సరైన స్థలం లేకపోవడంతో, కోటిరెడ్డి తన సొంత భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ స్థలాన్ని సోమవారం ఏపిఎం యేసయ్య స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, పంచాయతీ సెక్రటరీ నాగరాజు తో కలిసి పరిశీలించారు.మహిళా సంఘాల అభివృద్ధికి, వారి సమావేశాలు మరియు కార్యకలాపాలకు శాశ్వత భవనం ఉండాలనే లక్ష్యంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సామాజిక ప్రయోజనం కోసం తన విలువైన భూమిని కేటాయించినందుకు గాను మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.ఈ భవన నిర్మాణం పూర్తయితే మండలంలోని అనేక స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో ఉపయోగపడనుంది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళిచారి అమీర్ ఇద్దయ్య మోలానా ఖాదర్ శివ సైదుమియ్య లింగయ్య కొండలు కారోబార్ ముదును పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పాడే మోసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 12:**
జానా కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, వారి స్వగ్రామం అనుములకు చెందిన కాకునూరి పెద్ద నారాయణ గౌడ్, చిన్న నారాయణ, వెంకటేశంల తల్లి బాలమ్మ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం నిర్వహించిన బాలమ్మ అంత్యక్రియలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని పాడేమోశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు మాజీ మంత్రి జానారెడ్డి మోకాల ఆపరేషన్ చేయించుకోవడం వల్ల కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కూడా బాలమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వ్యాపారవేత్త చిట్టి పోలు యాదగిరి, చింతల చంద్రరెడ్డి, ఆంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, రాజా ప్రసాద్, కట్టెబోయిన అనిల్ కుమార్, వెంపటి శీను, గొని రాజా రమేష్ యాదవ్ తదితరులు బాలమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు.

## మునిసిపల్ ఓట్ల జాబితా విడుదల

**తిరుమలగిరి, జనవరి 12 ప్రభాతవార్త.**
తిరుమలగిరి మునిసిపల్ ఓటర్ల ఫైనల్ జాబితాను అధికారులు సోమవారం విడుదల చేశారు. తిరుమలగిరి మునిసిపాలిటి మొత్తం 15 వార్డులకు గాను ఓటర్లు 15455. వీరిలో పురుషులు 7638 మహిళలు 781 7వార్డు.ఓటర్లు.పురుషులు.మహిళలు మరియు అధికారులు ఏర్పాటు చేశారు ఒకటో వార్డులో పురుషులు.557 మహిళలు 535 మొత్తం 1092. రెండవ వార్డ్ లో పురుషులు.442 మహిళలు 482. మొత్తం.924. మూడో వార్డులో పురుషులు 593.మహిళలు 629. మొత్తం 1222 నాలుగో వార్డ్ లో. పురుషులు. 543. మహిళలు.560. మొత్తం.1103. ఐదో వార్డులో పురుషులు.674. మహిళలు.655 మొత్తం .1329.ఆరో వార్డులో పురుషులు.498. మహిళలు.531. మొత్తం.1029 ఏడో వార్డులో పురుషులు.585. మహిళలు.565. మొత్తం.1150. ఎనిమిదో వార్డులో పురుషులు.493. మహిళలు.488. మొత్తం.981. తొమ్మిదో వార్డులో పురుషులు.557. మహిళలు.536. మొత్తం.1093. పదో వార్డులో పురుషులు.459. మహిళలు.482. మొత్తం.941. 11వ వార్డులో పురుషులు.492. మహిళలు.497. మొత్తం.989. 12 వార్డులో పురుషులు.454. మహిళలు.528. మొత్తం.982. 13 వ వార్డులో పురుషులు.470. మహిళలు.490. మొత్తం.960. 14 వ వార్డులో పురుషులు.434. మహిళలు.418. మొత్తం.852 15వ వార్డులో పురుషులు.387. మహిళలు.421. మొత్తం.808 వార్డుల వారీగా తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ మున్సిపల్ అధికారులు మరియు బిల్ కలెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్కిత్‌తో అగ్నిప్రమాదం



**.తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త**
తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మోత్కూర్ రోడ్డుపై ఉన్న సమత ప్రింటింగ్ ప్రెస్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆఫ్సెట్ ప్రింటింగ్, ఫ్లెక్స్ ప్రింటింగ్ మిషన్లు పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానికులు, దుకాణ యజమాని గుండు కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో ప్రెస్ నుంచి దట్టమైన పొగలు వెలువడటాన్ని గమనించి వెంటనే లోపలికి వెళ్లి చూడగా మంటలు చెలరేగినట్లు గుర్తించారు. అప్పటికే దుకాణంలోని మూడు కంప్యూటర్లు, మూడు ప్రింటర్లు, కౌంటర్లో ఉన్న రూ. 4,500 నగదు, సుమారు రూ.2 లక్షల విలువైన ఫర్నిచర్తో పాటు ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మొత్తం మీద రూ.13 లక్షలకు పైగా ఆస్తి నష్టం చుట్టుపక్కల వ్యాపారులు, మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని బాధితుడు గుండు కిరణ్ కుమార్ వాపోయారు. ఈ ప్రమాదంలో మొత్తం మీద రూ.13 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన వెల్లడించారు. దుకాణానికి ఇన్సూరెన్స్ భీమా సౌకర్యం ఉన్నందున సకాలంలో నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదని, ప్రాథమిక పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనతో మోత్కూర్ రోడ్డులో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

## బాల్య వివాహాలను నిరోధించాలి

**ఆత్మకూర్ (ఎం) జనవరి 12 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్‌లోను, ఎమ్మార్వో కార్యాలయంలోను అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ లావణ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణపై, అలాగే రోడ్డు భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం, ఎండి మోలానా విజయలక్ష్మి ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**ఆత్మకూర్ (ఎం), జనవరి 12 ప్రభాతవార్త**
: మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి భవనం వద్ద స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శులు ఆరె వెంకన్న, ఎలిమినేటి మురళీకృష్ణ ,మాజీ సర్పంచ్ జెన్నాయి కోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహాచారి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గజరాజు కాశీనాథ్ పాల్గొన్నారు.అదేవిధంగా నేతాజీ యువజన మండలి సభ్యులు ఉగ్గే నరేష్, బూడిద శేఖర్, తవిటి రాజు, పరుశురాం, యాస మురళి, పైళ్ల ప్రశాంత్, గుండెగాని కిరణ్, నాతి మనోజ్, యాస మహేష్, మాద నరేష్, గుండెగాని వినయ్, దిగోజు భరత్, అబ్బ సాయిలు, మల్లారెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపాలిటీ ముసాయిదా వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితా

**ప్రచురించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**
**మిర్యాలగూడ, జనవరి 12 ప్రభాతవార్త**



మిర్యాలగూడమున్సిపాలిటీ ముసాయిదా వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అధికారులు సోమవారంరాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీ చెందిన 48 వార్డుల ఫోటో ఓటర్ జాబితాను మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయంలో 1 వార్డు నుంచి 48 వార్డుల ఫోటో ఓటర్ జాబితాలను అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, టిపిఓ అంజయ్య, ఆర్ ఐ లు, సాంబయ్య, మనోజ్ కుమార్, ప్రసాద్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రచురించిన ఫోటో ఓటర్ జాబితా వార్డుల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.పట్టణంలో 48 వార్డులకు 93,020 ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు ముసాయిదా తుది ఫోటో ఓటర్ జాబితాలో ప్రకటించారు. 45,128 మంది పురుషులు, 47,878 మంది మహిళలు,14 మంది ఇతరులు ఉన్నట్లు ప్రకటనలు పేర్కొన్నారు. వార్డుల వారీగా ఓటర్లు ఈ కింద విధంగా ఉన్నాయి. వార్డ్ (1)లో 916 పురుషులు, 979 మహిళలు మొత్తం 1895, వార్డు (2) లో 960 పురుషులు 970 మహిళలు 1930 మొత్తం ఓటర్లు, వార్డు (3) లో ఒకవై 83 పురుషులు 118 మహిళలు ఇతరులు 1 మొత్తం 2,272, వార్డు ( 4) 940 పురుషులు 1006 మహిళలు, మొత్తం 1946, వార్డు (5) 958 పురుషులు,1001 మహిళలు, మొత్తం 1959, వార్డు (6)1289 పురుషులు, 1367 మహిళలు, మొత్తం 2656, వార్డు (7) 989 పురుషులు,1013 మహిళలు, మొత్తం 2002, వార్డ్ (8) 995 పురుషులు, 994 మహిళలు, మొత్తం 1989, వార్డు ( 9) 1050 పురుషులు, 1064 మహిళలు 7 ఇతరులు, మొత్తం 2121, వార్డ్ (10) 1050 పురుషులు 1091 మహిళలు మొత్తం 2151, వార్డ్ (11) 913 పురుషులు 942 మహిళలు మొత్తం 1855, వార్డు (12) 931 పురుషులు, 952 మహిళలు మొత్తం 1883, వార్డు (13) 877 పురుషులు, 931 మహిళలు మొత్తం 1808 వార్డు (14) 807 పురుషులు 874 మహిళలు, ఇతరులు 1 మొత్తం 1682, వార్డు (15) 915 పురుషులు 994 మహిళలు ఇతరులు 1 మొత్తం 1910, వార్డు (16)896 పురుషులు 985 మహిళలు మొత్తం 1881 వార్డు ( 17) 920 పురుషులు, 970 మహిళలు మొత్తం 1890 వార్డు (18) 1089 పురుషులు 1152 మహిళలు మొత్తం 2241, వార్డు (19) 1030 పురుషులు 1067 మహిళలు, ఇతరులు 1 మొత్తం 2098, వార్డు ( 20) 1169 పురుషులు, 1152 మహిళలు మొత్తం 2321, వార్డు (21) 1065 పురుషులు, 1113 మహిళలు మొత్తం 2178, వార్డు (22) 877 పురుషులు 960 మహిళలు మొత్తం 1837, వార్డు ( 23) 885 పురుషులు, 947 మహిళలు మొత్తం 1832, వార్డు ( 24) 862 పురుషులు 853 మహిళలు మొత్తం 1715, వార్డు ( 25) 1091 పురుషులు 1101 మహిళలు మొత్తం 2192, వార్డు (26) 866 పురుషులు 932 మహిళలు ఇతరులు 1 మొత్తం 1799, వార్డు (27) 954 పురుషులు, 929 మహిళలు మొత్తం 1883, వార్డు ( 28) 1022 పురుషులు 1108 మహిళలు మొత్తం 2130, వార్డు (29) 998 పురుషులు 1070 మహిళలు మొత్తం 2068, వార్డు (30) 909 పురుషులు 946 మహిళలు మొత్తం 1855, వార్డు ( 31) 1098 పురుషులు 1082 మహిళలు మొత్తం 2180, వార్డు ( 32) 885 పురుషులు 884 మహిళలు మొత్తం 1769, వార్డ్ ( 33) 800 పురుషులు 867 మహిళలు మొత్తం 1667, వార్డ్ ( 34) 770 పురుషులు 913 మహిళలు మొత్తం 1683, వార్డు (35) 841 పురుషులు 988 మహిళలు 1829, వార్డు (36)923 పురుషులు 1072 మహిళలు ఇతరులు 1 మొత్తం 1996 వార్డు ( 37) 696 పురుషులు 792 మహిళలు ఇతరులు 1 మొత్తం 1489, వార్డు (38) 819 పురుషులు 1029 మహిళలు మొత్తం1848, వార్డు (39) 938 పురుషులు 939 మహిళలు మొత్తం 1877, వార్డ్ (40) 880 పురుషులు 974 మహిళలు మొత్తం 1854, వార్డు (41) 859 పురుషులు 955 మహిళలు మొత్తం 1814, వార్డు (42) 839 పురుషులు 847 మహిళలు మొత్తం 1686, వార్డు ( 43) 1045 పురుషులు,1124 మహిళలు, మొత్తం 2169, వార్డు (44) 756 పురుషులు, 878 మహిళలు మొత్తం 1634, వార్డు ( 45) 959 పురుషులు, 1060 మహిళలు మొత్తం 2019, వార్డు (46) 831 పురుషులు 909 మహిళలు మొత్తం 1740, వార్డు (47) 880 పురుషులు, 841 మహిళలు మొత్తం 1721, వార్డు (48) 993 పురుషులు 1073 మహిళలు మొత్తం 2066 ఓటర్లు ఉన్నట్లు తుది ముసాయిదా జాబితాలో అధికారులు పేర్కొన్నారు.

## క్రీడా భారత్, మేరా యువభారత్ పోటీలు...



**రాజపేట జనవరి 12 ప్రభాతవార్త :**
రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో క్రీడా భారత్, మేరా యువభారత్, శ్రీ స్వామి వివేకానంద సేవా సమితి, భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో అండర్13 మరియు అండర్14 విభాగాల కబడ్డీ క్రీడా పోటీలు సోమవారం జరిగాయి. ఈ పోటీలకు రాజాపేట, యాదగిరిగుట్ట మండలాల పరిధిలోని సుమారు 30 గ్రామాల నుంచి 25 టీములు పాల్గొని క్రీడా స్ఫూర్తితో పోటీపడ్డారు.పోటీలలో ప్రథమ బహుమతి – మైలార్ గూడెం గ్రామ జట్టు, ద్వితీయ బహుమతి – మాసాపేట గ్రామ జట్టు, తృతీయ బహుమతి – చిన్న గౌరాయిపల్లి గ్రామ జట్టు నిలువగా ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహకులు మంత్రి ప్రగడ శ్రీధర్ జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు తాడం పాండు , బాదం ప్రకాష్ జీ, మేరా యువభారత్ ప్రతినిధి కొలిపాక అంబేద్కర్ , క్రీడా భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతి కన్నయ్య లు కార్యక్రమంలో పాల్గొన్నారు.రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ , చిన్న గౌరాయిపల్లి గ్రామ సర్పంచ్ భోగ లక్ష్మీనారాయణ , రఘునాథపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ , తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, గౌరవ అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సహకరించిన ప్రతి దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## డ్రగ్స్ ,గంజాయి పై కళాబృందం చే అవగాహన

**తుర్కపల్లి, జనవరి 12 ప్రభాత వార్త**
తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందంచే డ్రగ్స్, గంజాయి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాంతి పండుగ వేడుకలో పతంగులకు వాడే మాంజాను నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ఎండి జహంగీర్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు



## యువతకు స్వామి వివేకానంద బోధనలు శిరోధార్యం



**ఆలేరు, జనవరి 12,ప్రభాతవార్త:**
మన దేశం ప్రగతి పథంలో నడవాలంటే యువత, విద్యార్థులదే కీలకపాత్ర అని, అట్టి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆయన బోధనలు శిరోధార్యం అని శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని సోమవారం రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొదట స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు స్వామీజీ చూపిన మార్గంలో నడవాలని, చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక స్పృహ వంటి సద్గుణాలను అలవర్చుకోవాలని ఉద్బోధించారు. విద్యార్థి దశ నుండే ఏకాగ్రతను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, వి.స్వాతి, ఎం. మోనిక, ఆర్. పద్మలత మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**తుర్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సోమవారం స్వామీ వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆదర్శాలు యువత అనుసరించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పలుగుల శిరీష, కొత్తింటి సురేష్, పలుగుల శ్రీకాంత్, నీలం నరేష్, సుమంత్ ,రాజు, ప్రశాంత్ ,సుజిత్, కిరణ్ ,పంచద్దుల సాయి చందర్, జనార్ధన్ ,ఆకుల శీను, చిన్నూరి దానయ్య పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన



**తుర్కపల్లి, జనవరి 12 ప్రభాత వార్త**
తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోనె జహంగీర్, వార్డు సభ్యులు తూటి సుమలత మహేష్, తూటి రవికిరణ్, లింగాల సత్యం ,గోధుమ కుంట మధు, కొండ పద్మా దేవేందర్, కొండ పాండు, అంగన్వాడి టీచర్ కొన్నె సరిత, మాజీ సర్పంచ్ ధర్మారం యాదయ్య, గోనె శోభ, సింగం శ్రీను, సింగం ప్రభాకర్, గోధుమ కుంట మురళి, తోట కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆలేరు, జనవరి 12 ప్రభాతవార్త :**
ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రఖ్యాత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భవనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలయ చారిత్రక ప్రాధాన్యతను కాపాడుతూ సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని వారు సూచించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించి, కొలనుపాక శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ గొటం విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, గంగుల శ్రీనివాస్, మోత్కూర్ ఐలయ్య, మామిడాల నర్సింహులు, భాను,భీమగాని సంతోష్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి

**-నేటి నుండి జాతర ప్రారంభం**

**-జాతర ఏర్పాట్లకు సర్వం సన్నద్ధం**

**-ఏర్పట్లలో నిమగ్నమైన గ్రామపంచాయతీ**

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి భక్తుల పాలిట పెన్నిదిగా నిలిచి భక్తులతో



పూజలందుకుంటున్నాడు. దశాబ్ధాల కాలంగా గ్రామంలో ఉన్నటువంటి చెన్నకేశవస్వామి భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ వారి కొంగు బంగారంగా మారాడు. గ్రామంలోని పెద్ద గుట్టలో సుమారు 4వేల సంవత్సరాల క్రితం చెన్నకేశవస్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా వెలిశాడని గ్రామస్తుల విశ్వాసం ఈ క్రమంలో స్వామివారికి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన అభివృద్ధి ప్రధాత స్వర్గీయ దొడ్డ మోహన్‌రావు స్వయంగా కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన



ఆలయాన్ని నిర్మింప చేశారు.

–నేటి నుండి జాతర ప్రారంభం...

కాగా ఆలయంలో ఉన్నటువంటి చెన్నకేశస్వామి జాతర నేటి నుండి మూడు రోజుల పాటు జరుగనుంది భోగి పండుగ రోజున గోద కళ్యాణం, గణపతి పూజ, పుణ్యావాచకం స్వామి అభిషేకం, సంక్రాంతి పర్వదినాన మహాజాతర ప్రభబండ్లు తిరగడం జరుగుతుందని, 15న కనుమ పండుగ రోజున స్వామివారి ఊరేగింపు చేయనున్నారు.

–తరలిరానున్న భక్తులు...

కాగా ఈ జాతరకు చెన్నారావుపేట, నెక్కొండ, నర్సంపేట, గూడూరు, తదితర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల వారు సైతం తరలిరానున్నారు. సంక్రాంతి పర్వదినం వేళ బందువులతో జాతరలో సందడి నెలకొననుంది. ముఖ్యంగా గుట్టముందు ఉన్నటువంటి గద్దె వద్ద భక్తులు కొరవితండాలతో కానుకలు చెల్లించుకోనున్నారు. కాగా మూడు రోజుల పాటు కొనసాగే జాతరలో భక్తులకు పూజా వంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతామని ఆలయ పూజారి సముద్రాల సుదర్శణచార్యులు తెలిపారు.

జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు...

–సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి

మూడు రోజుల పాటు కొనసాగనున్న చెన్నకేశవస్వామి జాతరలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి పంచాయతీ కార్యదర్శులు



శ్యాంప్రసాద్‌లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే విద్యుత్ దీప అలంకరణ ఏర్పాటు చేశామని త్రాగునీటి సౌకర్యంతో పాటు దుకాణాల సముదాయాలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కాగా జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. నిరంతరం పోలీసుల నిఘాతో పాటు సీసీ కెమెరా ఏర్పాట్లు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు.

## నూతన కంప్యూటర్ ప్రారంభం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12**



నార్కెట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ సిస్టమ్ ను గ్రామ సర్పంచ్ నేతకానీ క్రిష్ణయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అన్ని శాఖలలో కూడా మార్పులు వస్తున్నాయని, ఉద్యోగులు వాటి వాడకంపై పట్టు సాధించి మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వారాల రమేష్, వార్డు సభ్యులు మిట్ట ప్రియాంక నరేష్, రేగట్టేలక్ష్మమ్మ నర్సి రెడ్డి, ఖమ్మంపాటి వెంకటయ్యగారు 3 వ వార్డు సభ్యులు, కూకుట్ల శ్రీకాంత్గారు 8 వ వార్డు సభ్యులు, గాదె శిరీష శివ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12**





సెంట్ మేరీస్ పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో రంగోలి పోటీలు నిర్వహించగా, విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ బాలా, సిస్టర్ రెజి పాల్గొని, పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, భారతీయ సంస్క ృతి సంప్ర దాయాలను ప్రోత్స హించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు పాఠశాల క్యాంపస్లో ఆనందోత్సా హాల మధ్య విజయవంతంగా నిర్వహించారు. పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన చెరువుగట్టు మాజీ సర్పంచ్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 12**

ఇటీవల నార్కట్పల్లి కి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పందిరి విష్ణుమూర్తిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ. సోమవారం స్థానిక నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, దయ్యాల స్వామి లతో కలిసి ఆయనకు చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. గ్రామ నాయకులు ఉన్నారు.



## కేజీబీవీ ఉపాధ్యాయురాలి కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

**డిండి, జనవరి 12, ప్రభాతవార్త,**



ఇటీవల మరణించిన టీఎస్ యుటిఎఫ్, ఎఫ్.డబ్ల్యూ.ఎస్ సభ్యురాలు పోతం నాగమణి కుటుంబ సభ్యులకు టీఎస్ యుటిఎఫ్ గుండ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూ.6 లక్షల యఫ్.డబ్ల్యూ.ఎఫ్. చెక్కును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ యం.రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేషం, ఎఫ్ డబ్ల్యూ ఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ గేర నర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ నాగమణి మేడం గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఒక లక్ష రూపాయలు ప్రకటించారు. అలాగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ దహన సంస్కారాలకు కూడా చేయూత లేని కే.జీ.బీ.వీ. సీఆర్టీలను , పెన్షన్ లేని సీ.పీ.ఎస్. టీచర్లకు ఆసరాగా, మానవతా సాయం కోసం, ప్రత్యేక పరామర్శే ఎఫ్.డబ్ల్యూ.ఎస్ నిధి.. అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, దేవరకొండ డివిజన్ నాయకులు, గుండ్లపల్లి మండల బాధ్యులు, నాయకులు, కెజిబివి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపోత్సవం

**మఠంపల్లి. జనవరి 12 ప్రభాతవార్త.**



మఠంపల్లి మండల కేంద్రంలో ఇస్కాన్ టెంపుల్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గ్రామ దీపోత్సవ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం 5 గంటలకు వేణుగోపాల స్వామి ఆలయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని పురవీధులలో భజన కార్యక్రమాలు భక్తి విభావరి కార్యక్రమాలతో గ్రామంలోని అన్ని దేవాలయాల వద్దకు దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు చేరుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున రెండవ సంవత్సరం దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ బృందం మరియు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మెటుపల్లి సిఐ,ఎస్ఐ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**





విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెటుపల్లి సి ఐ అనిల్ కుమార్, ఎస్ ఐ కిరణ్ కుమార్ లకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా పోలీసుల సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసా పత్రం అందచేశారు. ఇందులో భాగంగా నేరాల తగ్గుదలలో కృషి చేసిన అధికారులను ఎస్పీ అభినంద్నిచారు. సి ఐ, ఎస్ ఐ లకు ప్రశంశా పత్రం లభించడం పట్ల పట్టణ పలువురు నాయకులు, ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు.

## సెలవులకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

**హుజూర్ నగర్ క్రైమ్ జనవరి12, ప్రభాతవార్త :**

ఎస్ ఐ మోహన్ బాబు సంక్రాంతి పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎస్ ఐ మోహన్ బాబు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంతో పాటు గ్రామాల్లో దొంగతనాల నివారణ, రోడ్డు ప్రమాదాల నిర్మూలనపై పిఏ సిస్టమ్తో ఆటో ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇళ్ళలో విలువైన వస్తువులు ఉంచకుండా బ్యాంకు లాకర్ లో గాని తెలిసిన వారి ఇండ్లలో గాని దాచాలని లేదా తమతో తీసుకు వెళ్లాలని సూచించారు . ఇళ్లకు తాళాలు వేసి పండుగ జరుపుకోవటానికి వెళ్ళినవారు పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు . పక్క ఇంటి వారికి బంధువులు తెలిసివారికి చెప్పి ఇంటి ని గమనించాలని కోరాలని అన్నారు . పండుగ సెలవుల్లో పిల్లలు గాలి పటాలు వేగరవేసేటప్పుడు పెద్దలు గమనించాలని చైనా మంజ నైలాన్ దారాలు వాడకుండా సంప్రదాయ దారాలు ఉపయోగించేలా చూడాలన్నారు. చైనా మంజా విక్రేతలను గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పిల్లలకు టూ వీలర్లు ఇవ్వద్దని మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు .మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. గ్రామాల్లో పట్టణంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ప్రజల రక్షణే పోలీసు ధ్యేయమని అన్నారు . మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు .

## రామాలయంలో అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి12, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో ఉదయం విష్ణు సహస్రనామా ర్చన, గోదా స్తోత్తరం, రామాను జ స్తోత్తరం, తిరుప్పావై సేవా కాలం, మంగళ శాసనాల కార్య క్రమం నిర్వహించారు. పట్టణ మహిళా భక్తుల చేత గోదాదేవి అమ్మ వారికి ఒడి బియ్యం కార్య క్రమం నిర్వహించి, 108 రకాల ప్రసా దాలతో నివేదన కార్య క్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసా దా ల వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యని ర్వహణాధికారి గుజ్జుల కొండా రెడ్డి, స్థానాచార్యులు ముదుంబ శ్రీనివాసచార్యులు, రామకృష్ణ మాచార్యులు, నరగిరి నాధుని రంగభట్టర చార్యులు, భాస్కరా చార్యులు మురళీకృష్ణమాచా ర్యులు, పొనుగుపాటి అశోక్, పశ్య పిచ్చమ్మ, వెన్న పద్మ, భారతమ్మ, పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. జనవరి 12 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

